


# ప్రముఖాంధ్ర

ప్రపంచ తెలుగుల మానస పత్రిక

జనవరి 2018

సంపుటి : 24 **276** సంచిక : 1




## అదొక శబ్ద విశిష్ట పరిణామం వాక్కు! మానవునికే లభించిన హక్కు!

### వాక్కు శుద్ధంగా పలకడానికి తోడ్పడేది మాతృభాష ఒక్కటే!

**వా**క్కు వాగ్దేవతకు ప్రతిరూపం; మానవునికి లభించిన అరుదైన వరం.

విశిష్టాతి విశిష్టమైన వాక్కు మానవునికి హక్కుగా లభించింది. ఇది వాగ్దేవత ప్రసాదించిన అపురూపమైన వరం.

ఉద్వేగం కలిగించకుండా, ఉత్సాహంగా, ప్రియంగా, హితంగా, సత్యంగా, సహృదయకరంగా పలుకమని భగవంతుడు 'గీత'లో బోధించాడు. నిరంతర అధ్యయనం, అభ్యాసంతోనే ఇది సాధ్య మవుతుందన్నాడాయన. ఇదొక తపస్సు. దీనినే వాచిక తపస్సు అన్నాడాయన.

వాక్కు మధురంగా, మంజులంగా, మృదువుగా ఉండాలని వేదాలూ, ఉపనిషత్తులూ నిర్దేశించాయ్. వాగ్భూషితంగా వాక్కు ఉండాలని, అది అందరినీ రంజింపచేస్తూ, అందరివాడిని చేస్తుందని అధర్వణవేదం చెబుతూంది. వాక్కు మధురంగా ఉండడంవలన సకలమూ శుభకరంగా ఉంటుందని ఆ వేదమే చెప్పింది. దుర్లభమైన కార్యాలను సహితమూ శుభకరంగా ఉండడమేగాకుండా సఫలీ కృతమవుతాయని చెప్పింది.

శబ్ద విశిష్ట పరిణామం వాక్కు. శబ్దం ఆకాశం నుంచీ ఉద్భవిం చింది. మిన్నునుంచీ మన్నువరకూ ఈ శబ్దవోష్టిత వ్యాప్తమైంది. తరువాత స్పర్శ, రూప, రస, గంధాలుగా వాయువు, తేజస్సు, నీరు, భూమి నుంచీ పుట్టాయ్. అందుకనే ఈ అయిదింటినీ పంచతన్మాత్రలు అంటున్నారు. శబ్దానికి మూలం 'ఓం'కార మంటారు. 'ఓంకారము' అనేది 'అ' కార 'ఉ'కార 'మ' సంయుక్తాక్షరత్రయం అంటారు. 'బ్రహ్మం అని కూడా భగవద్గీత, ఉపనిషత్తులు చెప్పాయ్. ఇక్కారణంగా 'ఓంకారం' భగవత్స్వరూపం. ఇవి పరమేశ్వరుని ఢమరుకనాదం నుంచీ ఉద్భవించాయ్. ఆ శబ్దాలే అక్షరాకాంతాలైన యాభై ఆరు వర్ణాలు. అవే యాభై ఆరు అక్షరమాలకు మూలమయ్యాయి. ఈ వర్ణాలనీ వాగ్రూపాలే! ఈ వాగ్రూపాల్నే తెలుగు భాష మూలాక్షరాలుగా స్వీకరించింది.

వీటిలో లఘు, గురువులున్నాయ్. 'ఇ' కార 'ఈ' కార, 'ఉ' కార 'ఊ' కారములే గాకుండా హ్రస్వ దీర్ఘ స్వరములూ, ద్వి, త్రికారా స్వరూపములైన అక్షరములున్నాయ్. ఎన్నో భాషాక్షరములను తనలోనూ, తన భాషాక్షరములను ఇతర భాషలకూ ప్రసాదించిన భాష. తెలుగు భాష ఇది స్వతంత్ర భాష, అజంతా భాష. ప్రపంచ జనుల్లో పరివ్యాప్తమైన భాష.

ఏ దేశమేగినా, ఎందు కాలిడినా పొగడరా నీ తల్లి తెలుగు భాషనూ, నిలుపరా నీ జాతి నిండు గౌరవంబు – అన్న తెలుగు పెద్దల సూక్తిని మరువవద్దని ప్రపంచంలోని తెలుగు సోదరుల్ని కోరుతున్నాను.



ఇది వరమాల భాష! వాగ్దేవి భాష! మీరెన్ని భాషలైనా నేర్వండి! తల్లి భాషను మరువకండి!

బుధజన విధేయుడు

– గోటేటి శ్రీరామారావు


Editor : **GOTETI SRI RAMA RAO**, Printed, Published & Owned by **G.V.RAO**, Associate Editor at **GOTETI GRAPHICS**, 16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 33.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
**www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com**
**YEARLY SUBSCRIPTION : RS. 216/- PROMOTERS SUBSCRIPTION : RS. 2116/-**




ఆయన్నందరూ గోపురం హరికృష్ణ అంటారు. యెరసాల వెంకటహరికృష్ణుడని - ఆయన వంశోన్నతిని యెరిగిన వారంటారు. 2017 డిసెంబర్ 18వ తేదీకి సప్తపదుల వయసు వాడవుతున్నాడు. సప్తమం శుభప్రదం; వివాహం సమయంలో సప్త (అడుగులకో) పదములకో శుభత్వం సూచించబడింది.

ఏడడుగుల కలిసి నడుస్తూ ఏడేడు లోకాల దేవతల ఆశీస్సులందుకోమన్నాడు! నిండు నూరేళ్ళ సుఖ జీవితం పండించుకో - అన్న అంతర్భావం ఉంది.

నిజానికి మనిషి ఆయుర్భాగ్యం 120 ఏండ్లు - చైనాలో 120 ఏండ్లు జీవించేవారిప్పటికీ ఉన్నారు.

భారత గ్రంథంలో ధర్మరాజు, భీష్ముడు, శ్రీకృష్ణుడు 120 ఏండ్లకు పైగా జీవించిన చరిత్ర ఉన్నది. ధర్మరాజు 80 ఏండ్ల వయసులో పట్టాభిషిక్తుడయ్యాడు. శుభకార్యాల్లో మనం సంజీవ శరదశ్శతం అని దీవిస్తాం. శరదశ్శతం అనేదానికి వందేళ్ళు మించి అనే అర్థం ఉన్నది.

పసుపు కుంకుమల వ్యాపారం చేయడమే గాకుండా పదిమంది సౌభాగ్యాన్ని కోరే యెరసాల వేంకట హరికృష్ణుణ్ణి 2017 డిసెంబర్ 18వ తేదీన 69 సంవత్సరముల నిండు వయసు జవనుణ్ణి చేస్తుంది, ఆయన తన 70వ భీమ రథ శాంతిని ఈమధ్య చెన్నైలో ఘనంగా జరుపుకున్నారు. ఆయన నాకు అత్యంత ఆత్మీయుడు కాబట్టి నేను వెళ్ళి ఆ వేడుకను చూచి, ఆ దంపతులను ఆశీర్వదించాను. చెన్నైలోని ప్రముఖులు, ఆయన శ్రేయోభిలాషులు, ఆయన కుటుంబీకులు పాల్గొన్న వేడుక చాలా చక్కగా జరిగింది. సంజీవ శరదశ్శతం అని దీవిస్తున్నాం.

**- గోటేటి శ్రీరామారావు**






నేమో, చక్కని గదులతోబాటు ఓ చక్కని కామన్ హాలును కూడా నిర్మించారు. వారికే విధంగానూ అనాధ భావన కలుగకుండునట్లు, మంచాలు, సేదతీర్చే కుర్చీలు ఏర్పాటుచేసారు.

ఉదయపు ఉపాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం ఉపాహారం, రాత్రి భోజనం ఏర్పాట్లుచేసారు. నేను చూచి ఆశ్చర్యపోయాను, నిజంగా అది 'అమ్మా నాన్నా' ఆదరణమే! అంతకన్నా విశ్లేషించి చెప్పుకోవచ్చు. అప్పటికే అక్కడ వారిలో ముఖాలు విచారరహితంగా, స్వంత కుటుంబంలో ఉండే వాతావరణము సృజింపచేసారు.

అన్నమో రామచంద్రా – అనే ఆర్తనాదమెప్పుడూ ఆంధ్రదేశంలో వినిపించేది కాదు. ప్రతీ పల్లె పల్లెనా, గ్రామ, గ్రామానా అన్నసత్రములుండేవి. కొంతమంది గృహస్థులు అన్నార్తులు ఎప్పుడు వస్తారా – అని ఎదురుచూసేవారు. కొంతమంది చదువుకునే విద్యార్థులకు వారానికో ఇంటివారు భోజనం పెట్టేవారు. అలా వారికి వారంలోని ఏడురోజులూ భోజనం సమకూరేది. కొన్ని పరిస్థితుల్లో ఆ యింటి భోజన సదుపాయం కుదరకపోతే – మరొకరు తమ యింటిలో భోజనం పెట్టేవారు కానీ పస్తులుండనిచ్చేవారు కాదు.

## దీనజ(గ)న బంధు

# జగపతి వేంకటేశ్వరరావు

## ఇలాటి దీనజ(న)గ బంధులెందరుంటారయా?

## నిజమైన దీనజ(గ)న బంధువుగా నిన్నే చూసాను!

**– నీవు సంపూర్ణ దీర్ఘాయుష్మంతునిగా, ఆరోగ్యమంతునిగా వర్ధిల్లాలి!**

**మరో తరం వారికి మార్గదర్శనం చేయాలి!!**

నా చిన్నప్పుడెప్పుడో దీనజనబంధు అనే సాంఘిక చిత్రం విడుదలైంది. సి. హెచ్. నారాయణరావో, వై.వి.రావో ఆ చిత్రంలో నటించినట్లు జ్ఞాపకం. ఆ చిత్ర వివరాలు జ(న)గపతి వేంకటేశ్వరరావుకు జ్ఞాపకం ఉండి ఉండవచ్చు. ఉండవచ్చునని ఎందుకంటున్నానో – అంటే – ఆ చిత్రం విడుదలయ్యే నాటికి ఆయనకూ చిన్న వయస్సయి ఉండవచ్చు. సినీమా చరిత్రను కూలంకషంగా యెరింగినవాడు కాబట్టి, ఆయనకు తెలిసి ఉండవచ్చునన్నదే నా భావన. సినిమా పరిశ్రమలో ప్రదర్శనదారునిగా, పంపిణీదారునిగా, చిత్ర నిర్మాతగా పలుతర బాధ్యతలు వహించిన చిత్ర జగపతికి తెలియని విషయాలుండవనే విశ్వసిస్తున్నాను.

అమ్మా, నాన్నయైన వృద్ధులను ఆదుకునేవారు. ఇప్పుడు లేనట్టు అప్పుడూ లేరు. ఆయన ఓ స్టార్ హోటల్, చిత్ర పంపిణీ, నిర్మాణ బాధ్యతల్ని నిర్వహిస్తూన్నప్పుడే 'అమ్మా, నాన్నా' వృద్ధాశ్రమం నిర్మించాలనే తలంపు కలిగింది. ఆ సమయంలో నేను జగపతి హోటల్‌లోని గదిని తీసుకుని ఉన్నాను. నాపై ఆయనకు ఏ సదభిప్రాయం కలిగిందో తెలియదు నన్ను కూడా తోడ్కొని వృద్ధాశ్రమ ప్రారంభానికి తీసుకుని వెళ్ళారు. అది కూడా ఆయన అందమైన మనస్సుకు తగినట్లు జగపతీ హోటల్ భవనం లానే నిర్మించారు. అక్కడకు వెళ్ళేవరకూ అదేదో సత్రములా ఉంటుందని అనుకున్నాను. కానీ వృద్ధులు విచార రహితముగా ఆ సుందర భవనంలో ఉంటే – తాము అనాథలము కాము అనే భావన స్ఫురించవచ్చు నేమో– అను భావనను కలుగకుండా ఉండేట్లు నిర్మించారు. అందు అనాథలే కాదు, కొడుకులూ, కోడళ్ళూ ఉండి నిరాదరణకు గురియైన వారికి 'అమ్మా–నాన్న'గా నేను ఆశ్రయం ఇస్తానన్న భరోసా కల్గించేలా భవనాన్ని నిర్మించారు.

హోటల్ నిర్వహించిన అనుభవం ఉన్నందువల్ల

వృద్ధాశ్రమమనేది అలాటిది కాదు, వారికి రెండుపూటలా భోజనమూ, రెండు పూటలా ఫలహారమూ అందిస్తూ, అనారోగ్య వాత పడితే వైద్య సౌకర్యాలు కూడా సమకూర్చాలి. వారు నడవలేనివారికి, రిక్షాలోనో, వాహనంలోనో, చేయి పట్టుకునో తీసుకుని వెళ్ళి చికిత్స చేయించాలి.

వృద్ధులకు తిండీ బట్టలు పెట్టగానే సరిపోదు, ఇలాటి చేయూత కూడా యివ్వాలి.

వేంకటేశ్వరరావేమంత మధ్య వయసువాడు కాదు; కానీ ఆయన లేని వయసు పటిమను సమకూర్చుకుంటూ పసిపిల్లలకు సేవ చేసినట్లు చేస్తూన్నారు. కాలు కదపలేని వారుంటారు. అడుగు తీసి అడుగు వేయలేని వారుంటారు. వారందరికీ సేవలు చేయాలంటే నౌకర్లు కూడా చేయరు. అన్నిటికీ తానై సేవలు చేయాలి. కొన్ని పరిస్థితులలో ఆయనే వారికి చేదోడవుతారు. మనసా, వాచా, కర్మేణా చేయాలి. అలా త్రికరణశుద్ధిగా చేస్తున్న వేంకటేశ్వరరావుకు నా అభినందనలందచేస్తున్నాను. ●




# 68 ఏండ్ల పడుచువాడు!
# 64 కళలలోనూ ఆరితేరినవాడు!
## ఆడంబర మెరుగనివాడు సాహితీ వరప్రసాదుడు కె.ఐ. వరప్రసాద్‌రెడ్డి!



జీవితమెంతో విలువైనదిరా! ప్రతీ నిముషమూ విలువైనదిరా– అన్నాడు నా ఆప్తమిత్రుడైన దాశరథి. ఆయన తెలుగు సినిమా కవిగా– అన్నపూర్ణా సంస్థలో మేడమెట్లు దిగుతూ, నన్నో రె(యె)ండో మెట్లు ఎక్కిస్తూ– గోటేటిగారూ! మీరంటే నాకెంతో ఇష్టం. కొత్తగా సినిమారంగంలో కవిగా ప్రవేశించినవారిని ప్రోత్సహించ డంలో – గోటేటికి సాటేటి– గోటేటి మేటి శ్రీరామారావే! ఆయన వాణి మధుర వాగ్వాణి అనేవారు. అప్పుడు నేను 'సినిమా– సాహితీ రంగవాగ్వాణిగా 'మధురవాణి' మా(న)స పత్రిక సంపాదక బాధ్యతలు నిర్వహిస్తుండేవాణ్ణి!

సంపాదక శీర్షికపైన, 'మధురవాణి' పేరుకు దిగువన 'మృదు మధుర భావాల ముంచి తేల్చెదవు! మధువు గ్రోలిన చందాన మత్తు నుంచెదవు! మధురవాగ్వాణి నిను గొల్తునే మధురవాణీ'– అన్న మకుటం పదాలు చదివిన తరువాతనే మధురవాణి చదవడం ప్రారంభిస్తానేవారు. దాశరథి ఆయనది మధుర భాషణే కాని, ముఖస్తుతి భాష కాదు.

అలా అని నేను కె.ఐ. వరప్రసాదరెడ్డిని ముఖస్తుతి చేసి చెప్పడం లేదు.

ఓమా! ఉమా అని పర్వతరాజ తనయను పరమేశ్వరుడు పిలిచాడట.

భారత సాంప్రదాయం 'అమ్మ'కు ముఖ్యస్థానమిచ్చింది. మాతృస్థాన ఉన్నతో న్నతి కోసం ప్రకృతినీ పుడమినీ మాత అన్నది! మనం దేశమునూ 'మాత'గా కొలుస్తున్నాం. భారత సాంప్రదాయంలోనే పంచమాతృక ఉన్నది. మహిళ లందరికి మాతృస్థానమిచ్చి అత్యంత గౌరవమిచ్చే గొప్ప సాంప్రదాయం మనది. ఆంధ్రదేశంలో మాతృ ఆరాధన కొనసాగుతుందని చెప్పడానికి శాంతా బయోటిక్స్ అధిపతి వరప్రసాదరెడ్డి గారే నిదర్శనం. ఇటీవల ఆయన తన పుట్టిన రోజున చిత్తశుద్ధితో జరిపిన మాతృవందనం నిదర్శనం. గృహిణీమణులైన తల్లులను పిలిపించి వారిలో తన తల్లిని చూసుకుంటూ సత్కరించాడు. ఆయన అంతస్తుకు తగినట్లు తన పుట్టినరోజును కేకులను కట్ చేసి వైభవంగా జరుపుకోవచ్చు! లేదా అసంఖ్యాకులైన ఆయన శ్రేయోగాములు జరిపించనూవచ్చు. ఈ అట్టహాసములేవీ లేకుండా – మాతృసమానులందర్నీ సత్కరించడంలో ఆయన సహృదయత, సౌజన్యత కని పిస్తుంది. నిజానికిదే మాతృవందనం.

68 సంవత్సరాల నవయవ్వన యువకుడు కె.ఐ. వరప్రసాదరెడ్డి నిండు నూట ఇరవై సంవత్సరాలు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఏడుకొండల ఠేడును ప్రార్థిస్తున్నాను. 84 ఏండ్ల పెద్దవానిగా ఆశీర్వదిస్తున్నాను. ●



### కళకు భాషాభేదం లేదని నిరూపించినది తెలుగు కళాకారులే!
### ఆలాటి కళాకారుడే ఎస్పీ. బాలసుబ్రహ్మణ్యం

అరవై ఏండ్లు దాటినా, అరవై నాలుగు కళలను ఔపోసన పట్టినట్లు అనేక భాషా చిత్రాల్లో తన గొంతు నెరువిచ్చి, అనేక మంది కళాకారులు తామే పాడినట్లనుభూతిగా పాటలు పాడిన మేటి గాయకుడు శ్రీ పండితా రాధ్యుల బాలసుబ్రహ్మణ్యం (షార్టుకట్‌లో 'ఎస్పీబి' అనబడు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం) వేలకొద్దీ పాటల్ను భారత చలనచిత్రాలన్నిభాషలన్నిటిలోనూ పాడిన ఘనత ఆయనిది. అలాగే నటునిగా తన సామర్థ్యాన్ని నిరూపించాడు. నిర్మాతగా, సంగీత దర్శకునిగా, 'పాడుతా తీయగా' అనే బుల్లి తెర కార్యక్రమాల ధనునిగా, ఘనునిగా పేరొందిన వ్యక్తి. దేశం 'గర్వించదగ్గ కళాకారులు తెలుగులో ఉన్నారనీ నిరూపించిన బాలసుబ్రహ్మణ్యానికి మా శుభాశీస్సులు తెలియచేస్తున్నాం. ప్రస్తుతం ఆధ్యాత్మికతతో తన్మయత్వం చెందుతున్నట్టు వార్తలు చూస్తున్నాను. ఈమధ్య వాట్సాప్‌లో ఆయన కాశీ పట్టణంలో హోమంలో పాల్గొనడం. శ్రీ చాగంటి కోటేశ్వరరావు గారి గోశాలకు ఆవు దూడను దానమిచ్చి గోపూజలో పాల్గొనడం ఆనందదాయకంగా వుంది. ఇంకా ఇటువంటి సేవలు మరిన్ని చెయ్యాలని కోరుతున్నాను. గోటేటి నిర్మించిన పలు తెలుగు చిత్రాల్లోనూ, హిందీ అనువాద చిత్రంలోనూ బాలసుబ్రహ్మణ్యం పాడడం కూడా ఓ విశేషం. ●


Beautiful City - Beautiful Hotel




Foreverar your Serivice in the Heart of Visakhaparnam

HOTEL Daspalla

Suryabagh, Visakhapatna - 520 020, A.P., India.
Ph : 2564825 (6 Lines), 2563141 (4 Lines), Fax : 91-0891-2562043
E-mail : dspvizag1@rediffmail.com, Visit us at : www.daspallahotels.com
Call National Toll Free No. : 1800-425-4225

మద్రాసు విశ్వవిద్యాలయ
తెలుగు బోధనా శాఖ పూర్వాధ్యక్షుడు!
ఉద్దండ పండితగరిష్టుడు!
గొప్ప గొప్ప స్నేహ సాహితీ గరిష్టుడు ఎవరయ్యా!
ఇంకెవరు అని ప్రశ్నించుకుంటే
జీనియస్ జీ.వి.యస్సార్ కృష్ణమూర్తి
యని చెప్పాలి
-ఇంకా వివరంగా చెప్పాలంటే
గోపాలుని షణ్ముఖ
రాధాకృష్ణమూర్తియని
చెప్పుకోవాలి-





గోపాలుని వంశీయులు చక్కని మర్యాదస్తులు! ఇంకా చెప్పాలంటే మర్యాద యిచ్చిపుచ్చుకొనేవారని చెప్పాలి!

మా పెద్దబ్బాయికి గోపాలుని వారి అమ్మాయితోనే పెళ్ళి చేసాను. నా పెద్ద వియ్యంకుని ఇంటిపేరు గోపాలునివారే!

ఆయన మద్రాసు ప్రభుత్వం ఇంగ్లీషు వాచిక పుస్తకాలను ప్రవేశపెట్టడానికి పూర్వమే, జయభారత్ పబ్లిషింగ్ హవుస్ పేరిట వాచికాలూ, ఉప వాచికాలూ ప్రచురించారు. ఆ రకంగా, గోపాలుని వారితో మాకు వియ్యపు సంబంధం ఏర్పడింది. వారు వీరూ ఒకరు కారేమో కాని ఒకరితో వియ్యం మరొకరితో నెయ్యం ఏర్పడింది. ప్రపంచ తెలుగు సమాఖ్య ఏర్పడినపుడు బిఎస్సార్ కృష్ణ సహాధ్యాయునిగా గోపాలుని షణ్ముఖ రాధాకృష్ణ మూర్తిగారితో సన్నిహిత సంబంధం ఏర్పడింది. పిమ్మట మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగుశాఖతో నాకు సత్సంబంధం



యేర్పడినపుడు, షణ్ముఖ రాధా కృష్ణమూర్తిగారిని తరచు కలుసుకోవడంతో మరింత సన్నిహితత్వం పెరిగింది. వారు నా శ్రేయః కాములు గురుతుల్యులు కాళీ వర ప్రసాదులైన ప్రసాదరాయ కులపతి గారు (ఇప్పటి కుర్తాళం పీఠాధిపతి సిద్దేశ్వరనాంద భారతీ స్వామివారు) జీయస్సార్‌గారు వారి బంధువర్గంలోని వారని ఎరింగి ఉండడం కూడా నా పరిచయం పటిష్టత ముఖ్యంగా రాధాకృష్ణమూర్తిగారు బీయస్సారు కృష్ణగారి ఆత్మీయులూ, స్నేహితులు కావడంతో నాకు గరిష్టమైన వాత్సల్యం పెరగడానికి కారణమైంది.

తాననుకున్న భావానికి కట్టుబడి ఉంటారు. మాట తొణకదు. ఎదుటివారెంతటి వారైనా ఆయన విశ్వాసాన్ని ఎదురించి మాట్లాడితే సహించరు. ఘట్టిగా సమాధాన మిస్తారు.

ఒకసారి పొట్టి శ్రీరాములు మిషన్‌లో జరిగిన సభలో సి.నారాయణరెడ్డి మాట్లాడిన మాటతో ఏకీభవింపకపోగా, ఎదురు తిరిగి మాట్లాడారు. తాను మాట్లాడిన మాటను సమర్థించుకున్నారు. నేను ఆశ్చర్యపోయాను. జీయస్సార్ భాషా గరిష్టిగానీ, భాషా గర్విష్టి కారనే నిర్ధారణకు వచ్చాను. ఆయన తన మంచితనంతో ఎందరినో తన వాళ్ళను చేసుకున్నారు. ఎవరికివారు మడికట్టుకుని తన చుట్టూ దడి కట్టుకున్న వారెందరు ఉన్నారు! కానీ వీరు వారందరికీ అతీతులై ఆత్మీయులై ఆత్మీయతను పంచుకొంటున్నారు. పెంచుకుంటున్నారు. కత్తిమీద సామువంటిదైనా మీ బుద్ధి కుశలత అందరి మెచ్చుకోలు పొందగలడం మీకే చెల్లింది. సెహబ్బాష్ గోపాలుని షణ్ముఖనానందరాయ సెహబ్బాష్! ●



# బాపు... ఓ అద్భుతం!

'చిత్ర' జగత్తులో ఆ రెండక్షరాల పేరు అద్భుతం! చలనచిత్రమైనా, అచలన చిత్రమైనా... అది ఆయన గీసినా, తీసినా అది నిర్ద్వంద్వంగా కళాఖండమే! ఆ రెండక్షరాలు పేరు 'బాపు'. కదలని బొమ్మలతో పాఠకుల్ని, కదిలే బొమ్మలతో ప్రేక్షకుల్ని సమ్మోహితుల్ని చేసే ఆయనిది ఏ మోహాలకూ లొంగని మహోన్నత వ్యక్తిత్వం.

బాపు బొమ్మల్నీ, బాపు సినిమాల్నీ ఇష్టపడడం మన సంస్కారానికి నిదర్శనం అన్నంతగా ఆయన తీసిన, గీసిన చిత్రాలు తెలుగువాళ్ళని ప్రభావితం చేశాయి అంటే అతిశయోక్తి కాదేమో! కవులు ఎన్నో పదాల్లో వర్ణించిన దేవతా మూర్తుల్ని కొద్ది రేఖా చిత్రాల్లో అద్భుతంగా ఆవిష్కరించినా వంద మాటల్లో చెప్పలేని భావాన్ని కథానాయిక ఒక్క కనుచూపులో చూపింగలిగినా అది బాపుకే చెల్లుతుంది. ఆయన కుంచెకు ఎన్ని వైపుల అదునో ఆయన ఆలోచనాలు అంత పదును.

బాపు బొమ్మలు మనతో నేరుగా మాట్లాడుతాయి. బాపు సినిమాలు మన గుండెల్లో గుడి కడతాయి. పరిమిత రేఖలతో బొమ్మల్ని గీసి అపరిమితమైన భావాల్ని వ్యక్తీకరించడం అలతి అలతి తేట తెలుగు పదాల్ని పొదుపుగా వాడి నటీనటుల సహజత్వ ప్రతిభను వెండితెరపై పరచడం బాపుకు కుంచెతో పెట్టిన విద్య. కథలకు, బాపు దీక్షగా బొమ్మలు వేస్తే ఆ బొమ్మలు కథల్ని సమీక్షిస్తాయి. అభినివేశంతో బాపు తీసిన సినిమాలు తెలుగుల జీవితాల్ని సమీక్షిస్తాయి. రామాయణాన్నంతటిని దృశ్యమానం చేసి తర తరాలకు తరగని సంపదగా అందించిన 'రామబంటు' బాపు. సపరివార సమేతంగా చూడదగిన ఎన్నో మనోజ్ఞమైన దృశ్యకావ్యాల్ని తెలుగు ముంగిట్లో 'ముత్యాల ముగ్గు'గా వేసిన దిగ్దర్శకుడు బాపు!! ఈటీవీ కోసం బాపు గీసి 'భాగవతం' ధారవాహిక నవరసభరిత నయనానందకర దృశ్య కావ్యం. అప్పటి దాకా వారే సెట్టింగులు, విచిత్ర వేషధారణల మధ్య నలిగిపోతున్న తెలుగు సినిమాని 1967లో తొలి చిత్రం 'సాక్షి'తో ప్రకృతి ఒడిలోకి తీసుకెళ్లి ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి ఆ సంవత్సరాన్ని సినిమా భాషలో 'సాక్షి నామ సంవత్సరం'గా ప్రకటించిన దార్శనిక ఘనాపాటి బాపు. తొలి చిత్రంతోనే తాష్కెంట్ చిత్రోత్సవానికి ఎదిగిన బాపు తర్వాతి కాలంలో తీసిన ఏ సినిమాలోనూ విలువలకు వలువలూడ దీయలేదు. నిబద్ధతకు నీళ్లొదలలేదు.

బాపుకి రాముడంటే ప్రాణం. రాముడే సర్వస్వం. ఆయన కుంచె రాముణ్ణి ఎన్నిసార్లు ఎన్నివేల తీరుల్లో చిత్రించిందో లెక్కలేదు. 'సంపూర్ణ రామాయణం' 'సీతా కళ్యాణం', శ్రీరామాంజనేయ యుద్ధం', 'త్యాగయ్య' 'శ్రీరామరాజ్యం' చిత్రాల్ని రసరమ్య దృశ్య కావ్యాలుగా మలచిన తీరు బాపుకి రాముడిమీదున్న అపార భక్తికి, రామకథానురక్తికి ప్రతీకలు. ఆయన దర్శకత్వ ప్రతిభకు తార్కాణం బాపు తన అసమాన ప్రతిభతో 'సీతా కళ్యాణం' కోసం చిత్రీకరించిన 'గంగావతరణం' సన్నివేశంలోని సాంకేతిక కళా నైపుణ్యాన్ని ఆయన కీర్తిని దిగంతాల దాకా వ్యాపింపచేశాయి. లండన్ చిత్రోత్సవంలో ఎందరో ప్రముఖుల ప్రశంసలతోపాటు, లండన్ ఫిల్మ్ఇన్‌స్టిట్యూట్ దర్శకత్వ శాఖా విద్యార్థులకు ఆ చిత్రాన్ని పాఠ్యాంశంగా పొందుపరచడం బాపు అసమాన దర్శకత్వ ప్రతిభకు నిలువెత్తు నిదర్శనం. తాను తీయబోయే చలనచిత్రపు సన్నివేశాలను సచిత్రంగా తయారు చేసుకుని ఆ తర్వాతనే చిత్రానువాదం చేయడం బాపు విభిన్న శైలి. తన మనసులో అనుకున్నది కాగితం మీద ఎంత అందంగా చిత్రీకరించుకుంటాడో అంతే అందంగా తెరమీద చూపించ గలడు. అంతగా మమేకమై చిత్రాలు తీస్తారు కాబట్టే బాపుని అభిరుచి ఉన్న ప్రేక్షకులు అంతగా అభిమానిస్తారు. దేవుడి ముందు అంతా ఒక్కటే అనే సందేశాన్నిస్తూ గోదారి అందాల్ని అత్యద్భుతంగా ఆరబోసే 'అందాల రాముడు', ఒకరి సంతోషానికి మరొకరు కారణమని అర్థంచేసుకుంటే దాంపత్యం నిత్యనూతనమనే జీవన సూత్రాన్ని సరస రసాత్మకంగా చూపించే 'పెళ్లి పుస్తకం', చిగురంత ఆశ జగమంతా వెలుగై నిలిచేలా స్ఫూర్తి నిచ్చే 'గోరంతదీపం' జడరగడతో శృంగార శాస్త్ర రహస్యాల్ని అమలినంగా కనులకింపుగా మనసు పులకింపగా తెరకెక్కించిన 'రాధాగోపాళం' బాపు బహుముఖ ప్రజ్ఞకు కొన్ని మెచ్చుతునకలు.

రేఖా చిత్రాలు, వ్యంగ్య చిత్రాలు, మూర్తి చిత్రాలు, తెలుగు వెలుగుల పద చిత్రాలు ఇలా ఏది గీసినా బాపు శైలీ, చిత్ర విధానం దేనికవే వైవిధ్యంగా ఉంటాయి. తెలుగు సంస్కృతిని తన బొమ్మల్లో నిక్షిప్తం చేయడం బాపు ప్రత్యేకత. ముంగిట ముగ్గులేసే ఆడపిల్లలూ, తలుపు చాటునుండి తొంగిచూసే కన్నె పిల్లలూ, పండగ సొబగులూ, పెళ్ళి సందళ్ళు బాపు బొమ్మల్లో కొత్త అందాల్ని సంతరించుకుని తెలుగు లోగిళ్ళలో శాశ్వత స్థానాన్ని సంపాదించుకున్నాయి. తెలుగువారి గృహస్వామ్య చిహ్నమైన ముగ్గును చిత్రాల్లో మమేకం చేసి, బొమ్మకు వాస్తవ్యతను అద్దిన చిత్రకారుడు బాపు తప్ప మరొకరు లేరేమో! స్నేహానికి ప్రతిరూపం బాపు. ముళ్లపూడి వెంకటరమణతో బాపుకున్న ఈ జీవన స్నేహితం 'బాపురమణ' అనే ద్వంద సమాసానికి తెలుగు సాహిత్యంలో చోటిచ్చింది. రమణ ఆలోచన బాపు బొమ్మకి ప్రేరణ అవుతుందా, బాపు బొమ్మ రమణ ఆలోచనకి ప్రేరణ అవుతుందా చెప్పలేం కాని బాపులేని రమణ లేరు. రమణ లేని బాపు లేరు.

అద్వితీయ స్వయం ప్రతిభకు నిలువెత్తు సంతకం బాపు తెలుగు అక్షరాల్ని బాపులిపిగా శాశ్వతంగా మనకు అందించిన అక్షరశిల్పి 'బాపు' తెలుగు సినిమాకు విశ్వవిఖ్యాతిని సముపార్జించిన బొమ్మర్షి బాపు.


బాపు అంటే బొమ్మ! బాపు అంటే సినిమా!
బాపు అంటే స్నేహితం బాపు అంటే సామరస్యం!
బాపు అంటే హాస్యం. బాపు అంటే వ్యంగ్యం!
బాపు అంటే సంప్రదాయం బాపు అంటే ఆధునికత!
బాపు అంటే సృజన బాపు అంటే అంటే కళ!
బాపు అంటే భావం! బాపు అంటే సాయగం!
బాపు అంటే సంస్కారం బాపు అంటే సాంప్రదాయం!
బాపు అంటే క్లిష్టం బాపు అంటే సంపూర్ణం!

ఒక్క మాటలో చెప్పాలంటే బాపిస్టుల దృష్టిలో 'పద్మశ్రీ' బాపు అంటే అద్భుతం

– పున్నమ రాజు

సితార సౌజన్యంతో

భగవంతునికి భక్తునికి
అనుసంధానమైనది
AMBICA DURBAR BATHI
అంబికా దర్బార్‌బత్తి




# శివానంద మూర్తి జీవిత విశేషాలు

కందుకూరి శివానందమూర్తి మానవతావాది, ఆధ్యాత్మిక, తత్వవేత్త. భారతదేశం లోనూ, విదేశాల్లోనూ ఆయనకు ఎంతోమంది శిష్యులు, అభిమానులు ఉన్నారు. సంప్రదాయం, సంస్కృతీ అంశాల మీద పుస్తకాలెన్నో రచించారు. ఆయన తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో 1928 డిసెంబరు 21న జన్మించారు. ఆయన తల్లి దండ్రులు సర్వమంగళ, వీరబసవరాజులు శివభక్తులు. దాదాపు 200 శివాలయా లను నిర్మించారు. చిన్నతనం నుండి శివానందమూర్తి ఆధ్యాత్మిక విషయాలపట్ల, ముఖ్యంగా యోగశాస్త్రం పట్ల ఎంతో ఆసక్తి కనబర్చేవారు. 1949లో సైన్సు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి సభార్డినేట్ సర్వీస్‌లో చేరారు. పోలీసు డిపార్ట్ మెంటులో హన్మకొండలో పనిచేస్తున్నప్పుడు కూడా ఆర్తులకు, పేదవారికి సేవ చేయడం పట్ల, హిందూ ధర్మ బోధన పట్ల ఎక్కువ సమయం వెచ్చించేవారు. ఆఫీసరుగా స్వచ్ఛంద పదవీ విరమణ చేసి సేవా కార్యక్రమాల పట్ల, సాంస్కృతిక సేవల పట్ల దృష్టి సారించారు.

సమున్నతమైన భారతదేశం, సనాతన ధర్మాలు వేళ్లూనుకున్న ప్రాచీన సంస్కృతి పట్ల ఆయనకు అమిత ప్రేమ. సన్యాసులతో సహా అందరూ ప్రజా సంక్షేమానికి ట్రస్టీలుగా, సంరక్షకులుగా తమ వంతు కర్తవ్యం నిర్వర్తించాలని తన ప్రసంగాల్లో తరచూ చెబుతు వచ్చారు. హిందూ ధర్మం, దాని చరిత్ర, సంగీత సాహిత్యాలు, నాట్య నాటకాల విషయాల్లో ఆయన ఒక విజ్ఞాన సర్వస్వం.

రాజకీయ, సాంస్కృతిక ఆధ్యాత్మిక చరిత్రమీద ఆయన రాసిన వ్యాసాలు ఒక తెలుగు డైలీలో ప్రచురితమై తరువాత భారతీయం పేరిట రెండు సంపుటాలుగా ముద్రితమయ్యాయి. కఠోపనిషత్ మీద ఆయన రాసిన కఠయోగ అన్న పుస్తకం బహుథా ప్రశంసలు అందుకుని, కంచిపీఠం పరమాచార్య, శృంగేరీ శంకరాచార్యుల మన్ననలను చూరగొన్నది. ఈ పుస్తకానికి ముందుమాట రాసిన డేవిడ్ ఫ్రాలీ 'అద్వైతం, జ్ఞానం, యోగం, దాని అంతర్వాహినుల గురించి తెలిసిన విశిష్ఠమైన వ్యక్తి శివానందమూర్తి' అన్నారు. హిందూ వివాహ వ్యవస్థ (2006), మహర్షుల చరిత్ర (2007), గౌతమబుద్ధ (2008) ఆయన ఇతర రచనల్లో ముఖ్యమైనవి. సరైన జీవన విధానం పట్ల సామాన్యుడికి స్ఫూర్తినిస్తూ ఆంధ్రభూమిలో ఆయన రాసిన 450 పైగా వ్యాసాలు ప్రచురితమయ్యాయి. పురాణాలు, కావ్యాలు, సాహిత్య గ్రంథాల నుంచి ఆంధ్రదేశ చరిత్రను క్రోడీకరించి మనకథ పేరిట గ్రంథస్థం చేశారు. ఇది హైదరాబాదు దూరదర్శన్‌లో 13 భాగాలుగా ప్రసారమైంది.

భారతీయ కళలను కాపాడుకోవాలనే తపనతో విశాఖపట్నం, భీమిలిలో ఏర్పాటు చేసిన ఆనందవనం ద్వారా ఆధ్యాత్మిక కార్యకలాపాలు నిర్వహించారు. సనాతన ధర్మ చారిటబుల్ ట్రస్టుకు ఆయన ప్రధాన ధర్మకర్త. భారతీయ సంప్రదాయ సంగీతాన్ని, నాట్యాలను ప్రోత్సహించేందుకు శివానంద కల్చరల్ ట్రస్ట్, ఆంధ్రా మ్యూజిక్ అకాడమీ లను నెలకొల్పి తెలుగు రాష్ట్రాలతో సహా ఎన్నో ప్రాంతాలలో సాంస్కృతిక, కళారంగా లకు విశిష్ట సేవలందించారు. రికార్డింగులకోసం ఆనందవనం ఆశ్రమంలో అత్యాధు నికమైన రికార్డింగ్ హాలును నిర్మించారు. ఇక్కడ వర్క్‌షాపులను నిర్వహిస్తుంటారు. లలిత కళలు, సాంకేతిక, విజ్ఞానం, వైద్యం, జర్నలిజం, మానవ శాస్త్రాలు, ఇతర రంగాల్లో కృషిచేసిన వారిని ఈ ట్రస్టు ఒక వేదిక మీదకు తీసుకుని వచ్చి సన్మానిస్తూ ఉంటారు. ప్రతి ఏటా హైదరాబాదులో ఈ అకాడమీ సంగీతోత్సవా లను నిర్వ హిస్తుంది. చెన్నైలోని శ్రీరాజలక్ష్మి ఫౌండేషన్ ఆయనను 2000లో రాజలక్ష్మి అవార్డుతో, తెలుగు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌తో సన్మానించాయి.

శివానందమూర్తిగారు చిన్నప్పటి నుండి ఆయనలో ఆధ్యాత్మిక లక్షణాలు కలిగి ఉండేవారని ఆయన గురించి బాగా తెలిసినవారు చెబుతుంటారు. అత్యంత నిరా డంబరంగా ఉండే ఆయన ప్రచారార్భాటాలకి దూరంగా ఉంటూ ఆధ్యాత్మిక బోధనలు చేసేవారు. ఆయన ప్రవచనాలు ప్రధానంగా సనాతన ధర్మం మీదనే సాగుతుంటాయి. సనాతన ధర్మాన్ని చిత్త శుద్ధితో పాటిస్తే భారతదేశానికి పునర్వైభవం సిద్ధిస్తుందని చెబుతుంటారు. సనాతన ధర్మాచారం వల్ల విలువలు ఏర్పడి ఆత్మగౌరవం ఇనుమ డిస్తుందని అన్నారు.

సద్గురు శివానందమూర్తిగారు 10-06-2015 బుధవారం తెల్లవారుజామున వరంగల్ జిల్లా మూలుగురోడ్డులో గల గురుకులధామ్‌లో 2.30 గంటలప్పుడు శివైక్యం చెందారు. 87 ఏళ్ల వయసుగల ఆయన గత కొంతకాలంగా వృద్ధాప్య సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. శివానంద మూర్తిగారు అనారోగ్యంతో ఉన్నప్పుడు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆయన కుమారుడికి ఫోన్‌చేసి సద్గురు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఎండల ధాటికి ఆయన అస్వస్థులయ్యారు. అప్పటి నుండి ఆయన ఆరోగ్యం క్రమంగా క్షీణించసాగింది, చివరికి 10-06-2015 బుధవారం తెల్లవారుజామున ఆయన కైలాసప్రాప్తి నొందారు. దేశ ప్రధాని ఆయన యోగక్షేమాలు విచారించారంటే ఆయనెంతటి విశిష్ట వ్యక్తో మనం తెలుసుకోవాలి.

**- వల్లూరు పవన్‌కుమార్,** గ్రేటర్ వరంగల్, బ్రాహ్మణ సేవాసమితి

*Lovely Stay at Holy Tirupathi* *The Gateway of Lord Balaji*

**HOTEL MAYURA**

**204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)**
**(Opposite Bus Station)**
**Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911**
**e-mail : mayurahotels@yahoo.co.in, Grams :**



# 55 వసంతాలు పూర్తి చేసుకున్న 'నర్తనశాల' కొత్తగానే ఉంటుంది!

అధర్మంమీద ధర్మం సాధించిన విజయానికి తార్కాణాలు... రామాయణ, మహాభారత ఇతిహాసాలు. రామాయణంలో సుందరకాండకి ఎంత ప్రశస్తి వుందో... మహాభారతంలో విరాటపర్వానికి అంత ప్రాముఖ్యత ఉంది. భారతంలోని విరాట పర్వం ఆధారంగా తెరకెక్కిన అద్భుత దృశ్య కావ్యం 'నర్తనశాల'. ఎన్టీఆర్ బృహన్నలగా, ఎస్వీఆర్ కీచకునిగా, సావిత్రి ద్రౌపదిగా, రేలంగి ఉత్తరకుమారుడిగా జీవించిన ఈ సినిమా తెలుగు చలనచిత్రసీమలో ఒక మాస్టర్‌పీస్.

బంధుమిత్రుల నుంచి క్షేమం కోసం సుందరకాండ పారాయణం చేయడం తెలుగునాట ఒక సాంప్రదాయంగా వస్తోంది. అదే విధంగా ఆంధ్రదేశంలో ఈనాటికీ సకాలంలో వర్షాలు పడటం కోసం, గ్రామాలలో విరాటపర్వం పఠించే సదాచారమూ ఉంది. 'సుందరకాండ పారాయణం వ్యక్తి క్షేమం' అనే పరిమిత ప్రయోజనం కోసమైతే, అందుకు భిన్నంగా విరాటపర్వ పఠనంలో సామూహిక విజయం, సామాజిక సంక్షేమం వంటివి ఇమిడి ఉన్నాయి. ఈ విరాటపర్వాన్నే కథాంశంగా ఎంచుకొని సముద్రాల సీనియర్ 'నర్తనశాల'ను రచిస్తే, దానిని అంతే అద్భుత దృశ్యకావ్యంగా పౌరాణిక బ్రహ్మ కమలాకర కామేశ్వరరావు మలిచారు.

1918లో నటరాజ మొదలియార్ 'కీచకవధ' పేరిట విరాటపర్వ కథని మూకీ చిత్రంగా నిర్మించి, భారతీయులే కాకుండా రంగూన్, కరాచీ నగర ప్రజలకు ప్రదర్శించారు. 1937లో 'విజయదశమి' పేరిట వెంకటనారాయణ అనే నిర్మాత కూడా విరాటపర్వాన్ని టాకీ చిత్రంగా తీశారు. 1963లో రాజ్యం పిక్చర్స్ బ్యానర్‌పై వచ్చిన 'నర్తనశాల' అప్పటికీ ఇప్పటికీ ఎవర్‌గ్రీన్‌గా నిలిచి అర్ధశతాబ్ది ఉత్సవాలను



ఎపుడో జరుపుకుంది. దీనికి ప్రధాన కారణం సముద్రాలవారి అద్భుత రచనాపటిమ, కమలాకర కామేశ్వరరావు దర్శకత్వ ప్రతిభ, ఎన్టీఆర్, ఎస్వీఆర్, సావిత్రి, రేలంగి వంటి నటుల నటనా చతురత, సుసర్ల దక్షిణామూర్తి సమకూర్చిన బాణీలు... ఇలా ప్రతీ విభాగం 'నర్తనశాల'ను కళాఖండంగా మలిచాయి. మరలా వినిపిస్తుందా? ఈ మధురగీతం వినిపించదు.



సలలిత రాగసుధా రససారం! భేష్భేషు!

ఏఁవి శ్రవణరంజితమైన రాగ సంపుటి, స్ఫుటీకరింపబడిన పదాల జాలువారుతనం జ్ఞాన సముద్రుడు సముద్రాల రాఘవ ఆచార్యునికే చెల్లింది. స్వరకల్పన సుసర్ల దక్షిణామూర్తికే అబ్బింది. మంగళంపల్లి బాలమురళీకృష్ణ గళానికే వన్నె తెచ్చింది, కమలాకరకామేశ్వరరావు, దృశ్యీదర్శీకరణకే వన్నె కూర్చింది!

–ఆనాటి నుంచీ ఈనాటివరకూ అలాటి సలలిత సమనోహరం వెండితెరపై సుకృతాకృతం కాలేదు. అందుకే ఆనాటి తెరను వెండితెర అన్నారు!

ఇతిహాస పురాణాలను తెరపై సుకృతీకరణం చేసింది తెలుగువారే! పాండవులు లేకుండా 'మాయాబజార్' చూపించినదీ తెలుగువారే! విరాటపర్వాకృతిని విస్తృతీ కరించి దృశ్యీకరించినా తెలుగువారే ముందు నిలిచారు. వారికి ముందుగానీ, వెనుకగానీ ఏ వొక్క అన్యభాషీయుడూ అనన్యమైన ప్రతిభా విశేషాల్ని చూపలేదు.

ఐదున్నర దశాబ్దాలకనన్తరమ్ కూడా నర్తనశాల వంటి చిత్రం ఏ భాషలోనూ రాలేదు. సముద్రాల రాఘవాచార్య కథా కథనం రచన, కమలాకర కామేశ్వరరావు వంటి దర్శక నిపుణత్వం, సుసర్ల దక్షిణామూర్తి వంటి సంగీత స్వరకల్పనం, వెంపటి పెద సత్యం నృత్య కల్పనం, ఎన్టీరామారావు ప్రత్యేక దృష్టిని నిలిపి నటించిన బృహన్నల పాత్ర పోషణం,– వేటికవే ప్రత్యేకతలు. బృహన్నలగా ఎన్టీరామారావు, విరాట్పుత్రిగా ఎల్. విజయలక్ష్మీ అందుకోసమే పుట్టారేమో!

వేయిపడగలెత్తి శేషుడు ఆడినట్లుగా నర్తనశాల భ్రమింపజేసింది. అప్పటికీ ఇప్పటికీ నర్తనశాలను మించిన చిత్రం రాలేదు.

ఎన్టీరామారావు, ఎస్వీరంగారావు, సావిత్రి, రేలంగి, ఎల్విజయలక్ష్మి– ఇలా ఒక్కొక్కరూ ఆ చిత్రానికి కారణజన్ములైతే, ఆ పాటకే పుట్టినట్లు మంగళంపల్లి బాలమురళీ కృష్ణ, ఆ పాట స్వరానుగుణ్యమైన నర్తనానికే పుట్టినట్లు ఎల్విజయలక్ష్మి జన్మసార్థకం చేసుకున్నారు. ఎస్వీరంగారావు కీచకపాత్ర పోషణ విదేశీ చిత్రాభి మానుల మదిలో చెరగని ముద్ర వేసుకున్నది.

నిర్మాత శ్రీధరరావు సముఖంలో 55 ఏండ్ల తరువాత రష్యన్‌హాలులో ప్రదర్శింపబడి జేజేలు అందుకున్నది. ఆనాటి నటులు కారణ జన్ములు. మరలా అలాంటివారు జన్మిస్తారా–యని నా కళ్లు అశ్రుజలపూరితములయ్యాయ్ ●



# బ్రౌను గ్రంథాలయోద్ధారకుడు జానమద్ది హనుమచ్ఛాస్త్రి

**'సి.పి. బ్రౌను' తెలుగుకు సేవచేస్తే, ఆ 'బ్రౌను'కు 'క్రౌను' (కిరీటం) పెట్టి ఇప్పటి వారందరికీ తెలియచేసిన ఏకైక వ్యక్తి జానుమద్ది హనుమచ్ఛాస్త్రి. ఆయన్ను కొందరు 'బ్రౌనుశాస్త్రి'గా కీర్తించడం విన్నాను.**

బ్రౌను మెమోరియల్ ట్రస్టు తరపున ఎంతో కృషిచేస్తూ ముప్పైవేలకు పైగా గ్రంధాలతో ఒక గ్రంధాలయాన్ని 'బ్రౌను' పేరిట నిలబెట్టిన కీర్తికూడా ఆయనకే దక్కుతుంది. ఆ గ్రంధాలయానికి ఓ భవన నిర్మాణం ఏర్పాటు కావడానికి కూడా ఆయన అవిశ్రాంత కృషిని చేశారు. 1995 నవంబర్ 29న వావిలాల గోపాల కృష్ణయ్యగారిచే ఆ భవన ప్రారంభం జరిగిందట.

జానమద్ది వారికి ఇద్దరు మహాస్ఫూర్తి ప్రదాతలు. ఒకరు బ్రౌను-ఆయన 'అక్షరాల వత్తి ఆరితే విశ్వం చీకటిమయం అవుతుందన్నారని- అది ఆరకుండా చూశారు, చూస్తున్నారు. రెండవది గాడిచెర్ల హరి సర్వోత్తమరావుగారు. వారికి గ్రంధాలయోద్యమంపై మక్కువ ఆపారం. దానికోసమే ఆయన అహరహమూ పనిచేశారు, జీవితాన్ని అంకితం చేశారు. వారినీ జానమద్దివారు ఆదర్శంగా తీసుకున్నారు. ఎనిమిది పదుల వయసు నిండినప్పటికినీ వారు సేద తీరడం లేదు, సేవను విస్మరించడం లేదు. జీవితంలోని పావు భాగాన్ని బ్రౌను కోసం, బ్రౌను గ్రంధాలయం కోసమే వినియోగించిన ఘనుడాయన. 1926 సం॥ము సెప్టెంబర్ 5న అనంతపురం జిల్లా రాయ దుర్గంలో సుబ్రహ్మణ్యశాస్త్రి, జానకమ్మ దంపతుల కుమార రత్నంగా జన్మించిన ఆయన, జన్మించిన రాయలసీమలోని అక్షరాస్యత కెంతో సేవ చేసి ఋణం తీర్చుకున్నారు. ఆయన మాటల్లో చెప్పాలంటే ఆయన ప్రాథమిక చదువు చాల విచిత్రంగా సాగింది. ఎందరో చదివినట్టు ఆయన వీధి బడిలోనే చదివారు. బియ్యంలో ఓనమాలు వ్రాసి అక్షరాభ్యాసమైనట్లు, వీధిబడి లోని ఇసుకలోనే అక్షరాలు దిద్దుకున్నారు. ఉపాధ్యాయుడు తెల్ల కాగితాలపై వ్రాసి యిచ్చే పాఠాలే, పాఠ్యపుస్తకాలు. జ్ఞాపకశక్తి, గ్రహణ శక్తీ అధికంగా ఉండడం, ఆయన స్వగ్రామం ఆంధ్ర కర్ణాటక సరిహద్దుల్లోని 'జానమద్ది' గ్రామం కావడం వలన తెలుగు కన్నడ భాషల్లో అధ్యయనం అలవడింది. ఆ రెండు భాష లందూ రచనలు చేసేవారు. అనువాదములు చేసేవారు. తెలుగు మాధుర్యాన్ని కన్నడం వారికీ, కన్నడ మాధుర్యాన్ని తెలుగువారికీ 'సవ్యసాచి'లా చూపించిన ద్విభాషా సాహితీవేత్త జానమద్ది. అవకాశం కల్పిస్తే ఇరు భాషల లిపి సంస్కరణకూ 'ఇరుసు'లా ఉపయోగపడేవారని అస్మదీయుల అభిప్రాయం (ఈ 'లిపి' సంస్కరణ ఎంతో కాలంగా ఇరుభాషా వేత్తల్లోనూ ఉంది, రాజకీయవేత్తలే కలిసి రావడం లేదు)

చదువుకుంటూనే ఉద్యోగాలు చేసిన ఘనుడాయన. ఉద్యోగం పురుషలక్షణం అన్నది వీరి విషయంలో ఋజూ అయింది. కాస్తో కూస్తో కళాభివేశం ఉంది. బళ్లారి రాఘవతో నాటకాల్లో నటించారు. దానివల్ల చదువుగానీ, ఉద్యోగం గానీ నష్టపడలేదు. టూరింగ్ టాకీస్‌లో అసిస్టెంటు మేనేజర్‌గా (జీతం 20 రూపాయలే సుమండీ-ఆనాడది పెద్ద జీతమే!) ప్రారంభమయిన శాస్త్రిగారి జీవన పయనం స్కూళ్ల ఇనస్పెక్టరుగ, ప్లానింగ్ సెక్షన్ ఇనస్పెక్టరుగ బహు విధాలుగా సాగింది. ప్లానింగ్ ఇనస్పెక్టర్‌గా కడప రావడంతో, ఆ కడపలోని గడపే ఆయనకు స్థిర నివాసమైంది. బ్రౌను గ్రంధాలయం సుస్థిరతకు కారణమైంది. బ్రౌనుశాస్త్రి పేరు ఏర్పడడానికీ కారణమైంది.

తాళ్లపాకలో పద పితామహుడు అన్నమాచార్య ఆలయం ఏర్పడటానికి గానీ అక్కడ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు ఏర్పాటు కావడానికి గానీ, కడపలో రచయితల సంఘం ఏర్పడటానికి గానీ, తన గ్రంధాలయ జీవితంలో మార్గదర్శియైన గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి జ్ఞాపకంగా గాడిచర్ల ఫౌండేషన్ ఏర్పడడానికిగానీ జానమద్ది హనుమచ్ఛాస్త్రి గారే కారణం. విశ్వనాధ, కాళోజీ, వావిలాల, వెలగా వెంకటప్పయ్య, పొత్తూరి వెంకటేశ్వరరావు వంటి వారిని గౌరవించే సందర్భం ఆయనకు తటస్థించింది. ఏటా సెప్టెంబర్ 14న గాడిచర్లవారి జయంతి సందర్భమున ఓ రచయితను రావించి సత్కరిస్తూనే ఉంటారు. శాస్త్రిగారు బహుగ్రంధకర్త. మంచి పుస్తకాల కోసం, సాహిత్యంకోసం శ్రమించే శాస్త్రిగారిలాంటివారు ప్రస్తుతం లేకపోవడం వెలితిగా కనిపిస్తోంది. కొందరు వ్యక్తులు చాలా ప్రత్యేకం. వారి స్థానం వారిదే. ●


SRI RAJARAJESWARI JEWELLERY

The Oldest Jewellery Shop in Pondy Bazaar

81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.
Phones : 28152387, 28154653

*The Purest Treasurer Mortal Times Afford is Spotless Reputation*

*We Provide your comfortable Stay and Tasty Food Hospitality*

Bhimas Deluxe Hotel

(PROPRIETORS BHIMAS HOTELS LIMITED)

34-38, G.Car Street (Near Railway Station),
TIRUPATI - 517 501 (A.P.)
Phone : 0877-2225521, 6669199, Fax : 2225471
Website : www.bhimasdeluxehotels.com
E-mail : bhimasdeluxe@rediffmail.com

# తెలుగు పద్యం పండితుల కొరకేనా - పద్యం పామరుల కర్థం కావాలి కదా!

తెలుగు పద్యం బాగా చదువుకున్నవారికీ, పండితులకూ, గురువర్యులకూ తక్క ఇతరులకు అర్థం కాదనే అపప్రద ఉన్నది. సులభగ్రాహ్యమైన, సరళపదజాలంతో, సుగుణదీప్తికమౌ నీతిశతక పద్యాలున్నప్పటికినీ – ఈ అపప్రద ఎందుకో తొలగలేదు. అలాటివారిలో వేమన, సుమతి, కుమార కృష్ణ శతకాల జోలికి పోయిన వారెవరూ లేరు. తిరుపతి వేంకట కవుల 'పాండవోద్యోగ విజయాలు' (కురుక్షేత్రం) నాటకం పద్యప్రభావం కోసమే పుట్టింది. నేటికీ జనం ఆ పద్యాల కోసమే ఆ నాటకాన్ని చూస్తున్నారు, వేసేవారు వేస్తున్నారు. అయితే నాటకంలో ఉన్న 300 పద్యాలు పాడి ఆ నాటకాన్ని ప్రదర్శించేవారు లేరు, ఓపిక చేసుకుని అన్ని పద్యాలు వింటూ నాటకాన్ని చూచేవారు అంతకన్నా లేరు.

**పామర భాషలో కూడా పద్యాలున్నాయ్!**

ఈమధ్య ప్రాచీన కవుల పద్యాలను వెదుకుతూంటే పామరులకు అర్థమయ్యే ఆ భాషలోనే పద్యం వ్రాసిన ఓ కవి పద్యం కనిపించింది!

**గుడగుడనీరు తాగుతది**
**గుప్పున ఊత్తది, దాని తోకలో**
**ముడుసులు గూకుతారు బవుమంతది**
**బేగి లగెత్తుతాది బల్లుదుకున లాగుతాది.**

– అంటూ ఆ కవిగారు వ్రాసిన పద్యం ఒకరి నోట విన్నాను. ఇంతకీ ఏంవిటా పద్యభావం, దేనిగురించి వ్రాసా రయ్యా అంటే – ఆనాడు కొత్తగా ఇనుప పట్టాలమీద కొచ్చిన పొగరైలు బండి గురించీ, శుద్ధ గ్రామ్యంలో పామరులైన గ్రామీణులనుద్దేశించి వ్రాసిన పద్యమిది.

ఆనాడు గ్రామజనం 'కొల్లాయి గట్టితేనేమీ, మాగాంధీ మాలడై తిరిగితేనేమీ, నాలుగు పలకలా పిలక నాట్యమాడే పిలక' అనే గాంధీ తాతగారి పాట తరువాత, రైలుబండిపై వచ్చిన ఈ పద్యాన్ని హృద్యమంగా పాడుకొనేవారట. చాలారోజులకు గానీ నాకీ పద్యం వ్రాసిన కవిగారి పేరు తెలియలేదు.

**ఇంటిసుట్టు వలనేత్తరు, సూత్తరు**
**వంక దణ్ణముల్ పెడతరు, మేలు సే**
**స్తమని పెగ్గెల బల్కుతరు పనైన ఎంబడి**
**తిరిగైన సూదరిసుమంటి ప్రబుద్ధులు**
**రాజ్యమేలితే కుడిసికు కుండసిస్త**
**మొగుండ్లయి సూస్తనె గొంతు గోయరా**

– ఇలా ఆయన రాయలసీమ మాండలికంలో పద్యాలు చెప్పేవారట. జనం ఇరగబడి సూసేవోరట అన్నాడాయన. ఆయన 'వినోదావధానం' అనే విచిత్రవధానాన్ని పల్లె పల్లెనా గ్రామ గ్రామాన్ని చేసేవారట. ఇప్పటి అవధానాల్లా ఆ అవధానానికి పృచ్ఛకులు అంటూ ఉండేవారు కారట. ఎదురు శ్రోతలుగా కూర్చున్నవారే నోటిమాటగా, చీటీలో వ్రాసియిచ్చి సమస్యలు చెప్పేవారట. ఆయన పామరమాండలీకంలోనే ఆశువుగా పద్యములు కూర్చి చెప్పేవారట.

ఇంతకీ ఆ కవిగారి పేరేంవిటయ్యా అని అడిగితే – నేనూ ఓ పత్రికలో చదివిన గుర్తండీ, ఆ కవిగారి పేరు 'మద్దులపల్లి వేంకట సుబ్రహ్మణ్య శాస్త్రి' గారటండీ అన్నారు. తరువాత నేనే కొన్ని వివరాలు సేకరించాను.

ఆయన 20వ శతాబ్ది ఆరంభపు కవియనీ, నెల్లూరులో పుట్టి, నంద్యాలలో కాలం గడిపారనీ, 74 సం॥ముల పాటు జీవించారనీ విషయ సేకరణ చేశాను. మహా పండితుడై నప్పటికినీ, సామాన్యుణ్ణి దృష్టిలో పెట్టుకుని వారికి అవగాహన మయ్యేట్టు కవితలల్లేవారని, మానవత మూర్తీభవించిన మహా మనిషియని విన్నాను. బడుగువర్గాల వారిపై వారికి వాత్సల్యం అధికం. వారిలో మాతృభాషా ఉత్సుకత కల్పించాలని చేసిన అనన్య కృషే ఆయన రచనలు.

ఆంధ్ర వచన భారతం, చతుర్దశమనుచరిత్ర, మానవుడు, గోసేవ, బ్రహ్మస్వామి జీవితం – ఇటువంటి గ్రంధాలే వారి రచనలు. అధ్యాపక వృత్తిని చేస్తూ, పిల్లల దృష్టిని తెలుగుపై నిలుపుతూ, ఇంట్లో ఉన్నప్పుడు అతిధులతో సాహితీ చర్చలు జరిపేవారట. రోజుకు ఒక్క అతిథికైనా ఇంట భోజనం పెట్ట కుండా ఆయన భుజించేవారు కాదని చెబుతారు. ఆ బడి పంతులు ఉద్యోగంలోనే అనాధల్ని సహితమూ ఆదరించేవారనీ, అప్పుడప్పుడు అడిగినప్పుడు వారికి ద్రవ్యం యిస్తుండేవారట. 'మహిషశతకం' అనే వ్యంగ్యాత్మక శతకాన్ని రచించారు. రాజకీయ నాయకులపై వ్యంగ్యాస్త్రములు సంధించారు.

ఆయన వ్రాసిన సత్యనారాయణ మహత్త్వం గ్రంధాన్ని ఆంధ్ర విశ్వ విద్యాలయం వారు 1934 సం॥ములో పాఠ్యాంశంగా చేశారని కూడా తెలుస్తూంది.

సీతారామ కళ్యాణం ఇతివృత్తంగా చేసుకుని 'పెండ్లి రాయబారం' అనే పుస్తకాన్ని తేటగీతుల్లో వ్రాస్తూ 'సకుల సద్గుణోపేత మా జనకజాత' యంటూ తన ఇరవైయేడేండ్ల వయసులోనే హృద్యమైన గ్రంధం వ్రాశారు, ఆ వయసులోనే కాశీ, రామేశ్వర యాత్రలను చేశారు. 1941 సం॥ములో తెలుగునాట, 1943 సం॥ములో బెంగాల్ నాట తీవ్ర కరువు పరిస్థితులు నెలకొనడం, ఆ ఇతివృత్తంతో ఆయన 'అమృత సందేశం' కావ్యం వ్రాయడమూ జరిగింది. సంస్కృతాంధ్ర భాషల్లో అత్యున్నతమైన పాండిత్యం ఉండీ, పామర జనాభిమానం కోసం, మాతృభాషాభిమానంతో, మాతృసేవాదీక్షతో పామర సాహిత్యాన్ని కొనసాగించిన కవి సుబ్రహ్మణ్యశాస్త్రికి జేజేలు! ●

"నేను"... అనే పదంలో 'స్వార్థం' వుంది
"మనం"... అనే పదంలో... 'బంధం వుంది'...
'ప్రేమించబడటం' ఒక అదృష్టమైతే,
వాళ్ళని దూరం చేసుకోవడం
మన 'దురదృష్టమే'...!!
అందుకే 'నేను'.. అనేది కాకుండా
'మనం' అనే అక్షరాలకి 'విలువ' ఎక్కువ....

*Compliments from*
**Sri Krishna Bhat**
*When you come to*
*Holy Pilgrimage Centre Tirupati & Tirumala*
**WOOD SIDE ANNEXE**
Opp. to Govindarajulu Temple, 20. E.car Street, Tirupathi.
**WOODSIDE**
**HOTEL WOODSIDE**
E.Car Street, Tirupathi. Ph : 2284464



# శ్రీ భగవద్గీతా మకరందం!

శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు



**112**

## పదునెనిమిదవ అధ్యాయము - మోక్ష సన్న్యాస విభాగయోగము

**67. ఇదం తే నా తపస్కాయ నా భక్తాయ కదాచన**
**నచాఽ శుశ్రూషవే వాచ్యం న చ మాం యోఽ భ్యసూయతి**

**వ్యాఖ్య :** ఈ గీతాశాస్త్రమును ఎవరికి బోధింపరాదో ఈ శ్లోకమున తెలియజేయబడినది. ఏలయనగా అతి పవిత్రమైన ఈ బోధ అపాత్రునకు, అనర్హునకు ఒసంగబడుట ద్వారా నిరుపయోగము కారాదు. అహంభావము, గర్వము హృదయమున బాగుగ తాండవించునపుడు జనులకీ బోధ చేసినను వారి మనస్సునకెక్కదు. మురికి గుడ్డకు రంగు పట్టదు. కావున వినయవిధేయతలు, భక్తిసేవాది భావములు మున్నుగునవి ఉన్నవారికే ఈ గీతాశాస్త్రను బోధింపవలెనుగాని తదితరులకు కాదని భగవానుడు చెప్పిరి. ఇట్టి అమూల్యమగు బోధ అనర్హుల చేతిలోపడినచో నిష్ప్రయోజనమై పోవునుగాన అట్టి స్థితిని ఎవరును కలుగజేయ కుండుటకుగాను గీతాబోధ చివర ఇట్టి హెచ్చరిక చేయబడినది. తపస్సులేనివారికి, భక్తిలేనివారికి గురు శుశ్రూష చేయని వానికి, భగవంతుని నిందించువానికి ఈ గీతాశాస్త్రమును బోధింపరాదని యిచట తెలుపబడినది. ఇచట తపస్సనగా పాపములను హృదయమాలిన్యమును తపింప జేయుటయే. 'ఈ సంసార బంధమునుండి ఎప్పుడు తప్పించుకొందుమా' యను తీవ్రపరితపన అనియు చెప్పవచ్చును. అట్టి ఉత్కటపరితపన గలవానికి పరమార్థ బోధ ఏది చెప్పినను బాగుగ ఒంటపట్టును (రోగికి ఔషధమువలె) ఇచట శుశ్రూషయనగా గురుసేవ, పెద్దల సేవ, భగవత్సేవయని చెప్పవచ్చును. లేక శ్రవణము చేయుటకు కుతూహలము అనియు పేర్కొనవచ్చును. 'కదాచన' అని చెప్పుట వలన ఇట్టి సుగుణములు లేనివారికి ఏ కాలమందును గీతాశాస్త్రమునుపదేశింపరాదని భగవానుడు హెచ్చరిక చేసిరి. వారెవరైనను సరియే లోకదృష్టిలో ఎంతటి గొప్పవారైనను సరియే. అవి కలవారికో- వారెంతటి నీచజాతి యందున్నను, విద్యాహీనులైనను సరియే తప్పక ఉపదేశింపవచ్చునని భావము. అపాత్రులకు, అనర్హులకు, అసూయాపరులకు, దైవవిద్వేషులకు, నాస్తికులకు బోధింపబడినచో ఆధ్యాత్మ విద్య సత్ఫలితములను గలుగజేయజాలకుండును. కావున యోగ్యులకే అద్దాని నుపదేశింపవలయును. ఇచట గీతా శాస్త్ర శ్రవణమునకు, పఠన పాఠములకు భక్త్యాది సద్గుణముల యొక్క ఆవశ్యకత చెప్పబడినది గాని, తదితరముకాదను విషయము బాగుగ గమనించదగియున్నది.

**68. య ఇమంఽ పరమం గుహ్యం మద్భక్తేష్వభిధాస్యతి**
**భక్తిం మయి పరాం కృత్వా మామేవైష్యత్య సంశయః**

**వ్యాఖ్య :** గీతా ప్రచారము యొక్క మహత్తర ఫలితమును భగవాను డిచట తెలుపుచున్నాడు. గీతా ప్రచారము యెడల భగవానుని కెంత ప్రీతియో ఈ వాక్యముల వలన వెల్లడియగుచున్నది. గీతా ప్రబోధ ఫలితము సాక్షన్మోక్షమే యని యిట వక్కాణింపబడినది. (మామేవైష్యతి) తన భక్తులకు గీతా శాస్త్రమును బోధించువారు పరాభక్తి కలవారై బ్రహ్మ సాయుజ్యమును బడయుదురని యిట వచింపబడినది. దీనిని బట్టి ఇతరులకు ఉపకారము చేయుటయే సర్వోత్తమ భక్తి (పరాభక్తి) యగుచున్నది. ఇతరులకు ఉపకారములు చేయుట యనగా ఆయా రూపముతోనున్న భగవంతునకు సేవ చేయుటయే యగును. కావుననే యిది సామాన్య భక్తిగా గాక పరాభక్తిగా నిట వర్ణింపబడెను. అన్నిదానముల కంటెను జ్ఞానదానము సర్వోత్తమమైనది. కావున ఇతరులకు చేయు జ్ఞానదానము పరాభక్తిగ నిట వర్ణింపబడెను. 'అసంశయః' అని చెప్పినందువలన అట్టి గీతా ప్రబోధకుడు తప్పక ముక్తి నొందగలడని, సంశయ రహితుడు కాగలడని విదితమగుచున్నది. కావున సర్వులున్ను ఇట్టి మహత్తర ఫలితము నొసంగుట ఈ గీతాశాస్త్రము తాము శ్రద్ధతో పఠించి దానిని ఇతరులకు కూడా బోధించుట ధర్మము.

**69. న చ తస్మాన్మనుష్యేషు కశ్చిన్మే ప్రియకృత్తమః**
**భవితా న చ మే తస్మా దన్యః ప్రియతరో భువి.**

**వ్యాఖ్య :** క్రిందటి శ్లోకమున్ను, ఈ శ్లోకమున్నూ భగవానునకు ఆధ్యాత్మ విద్యావ్యాప్తి యెడల, గీతాతత్త్వ ప్రచారము యెడల ఎంతటి ప్రీతి గలదో సువ్యక్తము చేయుచున్నది. గీతను భగవద్భక్తులకు బోధించువాని కంటె మిక్కిలి ప్రియమునొనర్చు వాడు తనకు మఱియొక డెవడును లేడని శ్రీకృష్ణమూర్తి వచించిరి. 'ప్రియకృత్తమః' అని 'తమ' ప్రత్యయమును వాడుటచే అట్టివాడు భగవానునకు మహా ప్రియము నొనర్చువాడని స్పష్టమగుచున్నది. (ప్రియకృత్, ప్రియకృత్తరః, ప్రియకృత్తమ) ప్రపంచములో దేవునకు ప్రియమొనర్చుటకై అనేక పుణ్య కార్యములను జనులు చేయుచున్నారు. కాని వారి యందఱికంటెను ఈ గీతతత్త్వ ప్రబోధకుడే అధిక పుణ్యమును సంపాదించుకొనుచున్నాడు. ఏలయనిన, అక్కార్యము ద్వారా యతడు సర్వేశ్వరునుకి మహత్తర ప్రియము నొనర్చుచు తత్ఫలితముగ సాక్షాత్ బ్రహ్మ సాయుజ్యమునే పడయుచున్నారు. అట్టివాడు భగవంతునకు పరమ ప్రీతిపాత్రుడు (ప్రియతముడు) అగుచున్నాడు. భూత భవిష్యద్వర్తమానముల యందు అంతటి ఇష్టుడు వేఱొకడు తనకెన్నడును లేడని శ్రీకృష్ణపరమాత్మ అట్టి గీతాప్రబోధకుని గూర్చి తన సదభిప్రాయమును వెల్లడించుటచూడ అట్టి గీతా ప్రచార కార్యము మహాపుణ్యప్రదమైనదని, భగవత్ప్రీతికరమైనదని తెలియుచున్నది. నిజముగా జీవితములో భగవంతునకు ప్రీతిపాత్రుడుగ నుండుట కంటె వేఱొక గొప్ప విషయమేమున్నది? అట్టి వాని జన్మ సార్థకమైనట్లే.

జగన్నాథుడగు సర్వేశ్వరునకు ప్రియుడుగా నుండుగల్గునట్టి జన్మము ధన్యము. అట్టి భగవత్ప్రియత్వమే జీవితపరమావధి కావున ప్రతివారున్నూ గీతాతత్త్వమును తాము చక్కగా అనుభూత మొనర్చుకొని, ఇతరులకున్ను దానిని బోధించవలెను. ఇవ్విధముగ తాను తరించి ఇతరులను కూడా తరింపజేసి, తద్వారా భగవంతునకు అతిప్రియముగా నుండ గల్గు సౌభాగ్యమును నోచుకొనవలెను. ఎవడు దేవునకు మిగుల ప్రియమగు కార్యమును జేయునో అతడు దేవునకు మిక్కిలి ఇష్టుడగును.

గీతా ప్రబోధము యొక్క మహిమను గూర్చి భగవాను డివ్విధముగ తెలియచేసినందు వలన ఇక ప్రతివాడును తమతమ గ్రామములలోను తమతమ పరిసర ప్రాంతాములలోను, గీతా సంఘములను స్థాపించి తద్ద్వారా గీతాజ్ఞానమును ప్రజలలో లెస్సగా వ్యాపింపజేయుట ధర్మము. అట్లు చేసినచో అది భగవానునకు అతిప్రియకర కార్యమై యలరును. వారున్ను సర్వేశ్వరునకు మిక్కిలి ప్రీతిపాత్రులగుదురు. (గీతా ప్రచారమును గూర్చిన వివరములకై గీతా మకరందం గ్రంథారంభమునం గల 'గీతా ప్రచారము' అను శీర్షిక క్రింద చూడదగును)

*(తరువాయి వచ్చే సంచికలో)*

# మాతృభాషాధ్యయనానికి మార్గాలున్నాయ్! అనుసంధాన భాషగా ఆంగ్ల ప్రాచుర్యాన్ని ఆపలేము!

ఈనాడు ప్రపంచ దేశాల మధ్య ఆంగ్లం ఒక్కటే అనుసంధాన భాషయిపోయింది. దాన్ని కాదనే ధీమా ఎవరికీ లేదు. ఆంగ్లం దరికి పోవని చైనా, జపానులు కూడా ఆంగ్ల భాషా ప్రాధాన్యాన్ని గుర్తించాయ్. తమ వ్యాపార లావాదేవీలను పశ్చిమ దేశాలతో పెంచుకుంటున్నాయ్.



ప్రాక్పశ్చిమ దేశాల్లో మనకు తెలుగువారు లక్షలకొలదీ పెద్ద పెద్ద పదవులో రాణిస్తూన్నారంటే ఆంగ్ల భాషే కారణం. సాంకేతిక పరిజ్ఞాన గ్రంథాలన్నీ ఆంగ్లంలోనే ఉన్నాయ్. అంతమాత్రాన మేము భృతినొసగే ఆంగ్లం నొకదాన్నే నేర్చుకొంటామనడం భావ్యం కాదు. మన్నింత వాళ్లనుగా తయారుచేసిన మన మాతృభాష తెలుగును నేర్చుకోవాలి. మనం నేర్చుకొంటేనే కదా – రేపు మన సంతతికి చెప్పకలుగుతాం. మనమే నేర్చుకోనినాడు మన పిల్లలు నేర్చుకుంటారా? నువ్వు నేర్చుకున్నావా – అని తిరగబడి అడుగుతారు. అసలు మనకు తెలిస్తేనే కదా మనం వారికి నేర్పేది! ముందు మనం నేర్చుకోవాలి. ఆసక్తి వుంటే మనం నేర్చుకోవడం తేలికే.

ఎలా ఎలా అని ఎందరో అడుగుతుంటారు. మనసుంటే మార్గం ఉండదా? ఇందుకు ఇలవేల్పులు నిఘంటువులు. నిఘంటువులంటే తెలియాలి కదా – 'ప్రతిదానికీ ఆంగ్లం అలవాటు పడిపోయాంగా – నిఘంటువు అంటే డిక్షనరీ. డిక్షనరీ అందరికీ తెలిసిందే.

ముందు జాగ్రత్తగా గుర్తెరింగి, ముందు తరాలవారి కోసం ఆనాడు పాఠశాలలో విధిగా 'శంకరనారాయణ డిక్షనరీ'ని కొనుక్కునేవారు. వెంకట్రామ అండు కో వెళ్లేసరికి పాఠ్యగ్రంథాలతో బాటు వారు శంకరనారాయణ డిక్షనరీ కొనుక్కోమని సలహా యిచ్చేవారు.

మన తెలుగుకు అహరహమూ కృషిచేసిన బ్రౌను దొర కూడా బ్రౌను డిక్షనరీని తయారుచేసి పెట్టారు. ఇంగ్లీషు నుంచీ తెలుగు పదాలకూ తెలుగు పదాల్నుంచీ ఇంగ్లీషు పదాలూ అవసరమనుకున్నపుడూ – ఈ డిక్షనరీలు ఎంతో సహాయకారిగా ఉంటాయని ఆనాటి భాషా పెద్దలు తీసుకున్న ముందు జాగ్రత్త చర్య. భాషకు కట్టిన భద్రతావలయం. ఈనాడు వాటన్నిటినీ విడిచిపెడ్తున్నాం. దీనిని గ్రహించారు కొందరు పుస్తక ప్రచురణకర్తలు. గైడులంటూ తయారుచేస్తున్నారు. 30 రోజుల్లో తెలుగు భాష, 30 రోజుల్లో ఆంగ్ల భాష, 30 రోజుల్లో ఏ ఇతర భాషనైనా నేర్చుకోవచ్చు అంటూ భాషా గైడులను తయారుచేస్తున్నారు. చదవడం, వ్రాయడం సులభంగా నేర్చుకొనే విధానాలున్నాయ్. ఇది కాదని, 'నేను అన్యభాషా ప్రదేశంలో ఉన్నాను, మాతృభాషాధ్యయనానికి అవకాశం లేదని చెప్పడం తప్పించుకొనే విధానమవుతుంది.

ఈనాడు తెలుగువారు అన్యరాష్ట్రాల్లో దేశాల్లో ఉంటున్నారు. వారుగానీ, వారి సంతతికి గానీ మాతృభాష రాదంటున్నారు. ముఖ్యంగా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఎందరెందరో లక్షలకు మించిన తెలుగువారున్నారు. తమిళ నాయకులుగా చెప్పబడుతున్న కరుణానిధి, వైగో ప్రభృతులు తెలుగువారే! కొన్ని కొన్ని రాజకీయ కారణాలతో తమిళం తమిళం అంటున్నారు. భాషా రాష్ట్రాలుగా దేశం విడిపోయినపుడు, వారు ఆస్తులను, సంపదలను, వృత్తులను, ప్రవృత్తులను, కొందరు వ్యాపారాలను విడిచిపెట్టి వెళ్లలేని సందర్భాలు సిద్ధించాయ్. ప్రస్తుతం తమిళనాడు ప్రభుత్వం నిర్బంధ తమిళ భాషా విధానాన్ని ప్రవేశపెట్టినందున సమస్య మరింత తీవ్రమైంది. ఎప్పటికైనా ఈ సమస్య వచ్చేదే! ముందు జాగ్రత్త చర్యగా తెలుగువారు శ్రద్ధ వహించకపోవడమే ఇందుకు కారణం!

తమిళనాడు విషయానికొచ్చినప్పుడు – ఇందు ఇంకనూ 40 శాతానికి మించిన తెలుగువారుంటూనే ఉన్నారు. కృష్ణగిరి, హోసూరులో చిక్కగానూ, చెన్నయ్‌లో చెల్లాచెదురుగా అధిక సంఖ్యాకులైన తెలుగువారున్నారు, తెలుగు పాఠశాలలున్నాయ్. వారెవరూ జనాభా లెఖ్ఖల్లోకి రాకపోవడం, మాతృభాషపై అలక్ష్య భావాన్ని చూపించడమే కారణం. అప్పయ్య దీక్షితులు, భారతియార్ వంటివారే తెలుగును మధురాతి మధురం' అన్నారే! ఆ అమృతం లాంటి తమిళం ఆయనకు ప్రాణమైనప్పుడు తెలుగువారికి తెలుగు ప్రాణం కాదా – తెలుగు నేర్చుకున్నప్పుడు మనసు వికసించదా, జ్ఞానం పెరగదా, తల్లి భాషను సంవత్సరాలు కొలదీ ఇక్కడే ఉంటున్న తెలుగువారు నేర్చుకోరాదా, తమిళ భాషా, తమిళ సంస్కృతీ, తప్ప తెలుగు భాషా, తెలుగు సంస్కృతీ ప్రాచీనమైనది కాదా – తల్లి భాషను పరిరక్షించుకోవడం వారి బాధ్యతయైనప్పుడు – తెలుగువారి తల్లిభాషయైన తెలుగును పరిరక్షించుకోవడం తెలుగువారికి బాధ్యత కాదా?

ఇలా తెలుగువారు కూడా ప్రశ్నించుకోవాల్సిన సమయం ఆత్మపరిశోధన చేసుకోవాల్సిన సమయం వచ్చింది. ఇది ఒక్క తమిళనాడులో ఉన్న తెలుగువారే కాదు, ఆంధ్రప్రదేశ్‌లో మాతృభాషను అలక్ష్యం చేస్తున్న తెలుగువారూ, అందుకొక రకంగా బాధ్యత వహించవలసిన ప్రభుత్వం కూడా ఆలోచించాలి. అతి తెలివి అనర్దదాయకం. ఆత్మగౌరవం ఆత్మగౌరవం అంటూ అరిచే తెలుగువారు ఆలోచించాలి. ●

## అతి తెలివి అనర్ధదాయకం

ఒకాయన విద్యావిజ్ఞతలకు మెచ్చి దేవుడొక వరం ఇచ్చి కోరుకోమన్నాడట. ఆయన తెలివి అపారం కదా – అది బ్రహ్మానుగ్రహం అనుకోలేదు. అతి తెలివిగా నేను చెప్పే పనులన్నీ చిటికెలో చేసే 'భూతాన్ని' తన కొసగమన్నాడట. బ్రహ్మదేవుడు 'తథాస్తు' అంటూ ఒక్క క్షణమైనా ఆ భూతాన్ని ఊరికే కూర్చోపెట్టవద్దు. ఊరకనే కూర్చోపెట్టావో అది నిన్నే మింగేస్తుంది సుమా అన్నాడట.

ఆ విజ్ఞాని విజయగర్వంతో – ఆ మాత్రం నాకు తెలియదా – నేను చూచుకుంటానులే – అన్నాడు. బ్రహ్మ అంగీకరించాడు. భూతం తన ఎదుట చేతులు కట్టుకుని నిలిచింది. అసురులు దేవతలందర్నీ వరప్రభావంతో చంపినట్లు – ఆయన అన్నిటినీ చంపిస్తున్నాడు. ఊళ్లో ఉన్నవాళ్లు చచ్చారు, ఊరి ప్రక్కవారు చచ్చారు. చెరువుల్లో ఉన్న నీటినంతా త్రాగి పశుప్రాణులకు చెట్టు చేమలకూ నీళ్లు లేకుండా చేయమన్నాడు. గుడిలో అభిషేకాలు జరుగనీయకుండా, దీపారాధన జరుగరాదు, మంత్రపఠనం చేయరాదు అన్నాడు – అన్నిటినీ భూతం నెరవేర్చింది.

'గుడిలోని దేంవుణ్ణి పిలుచుకుని రా' అన్నాడు భూతం పిలుచుకుని వచ్చింది. 'దేంవుడా – గడప దిగిరా–నీ కులమేంవిటో చెప్పు – నీకీ మణులూ, మాన్యాలూ, అలంకరణలూ ఎందుకు – చెప్పకపోయావో భూతాన్ని మింగివేయమను–' అన్నాడు. ఇలా దేవుణ్ణి ప్రశ్నలతో వేదిస్తూండే సమయంలో ఊరికే కూర్చోలేని భూతం – 'ఎవరిని మ్రింగమంటావ్' అని ప్రశ్నించింది. తన కులమేదో, మత మేదో చెప్పడకుండా తాత్సారం చేస్తున్న దేవుడిపై కోపం వచ్చిన ఆ విద్యావేత్త రోషంతో 'నన్ను' అన్నాడు. వెంటనే ఆ భూతం వాణ్ణి మింగేసి, ఇలాంటివారందరికీ వరాలిచ్చి–దేవుడా నీ ఉదారతను పాడుచేసుకోవద్దు' అంటూ అంతర్ధానమైంది. ●



# కవితలతో మానసం రంజింపచేయు జొన్నవి(పొ)త్తుల రామలింగేశ్వరరావు

కవికి వ్రాయడం కన్నా, వ్రాసిన కవితను గొంతెత్తి సభా జనులు గంతేసేట్టు చేయటం వలన ఆ కవీ, ఆ కవితా రెండూ రాణకు వస్తాయ్. సి. నారాయణరెడ్డి అందుకు ఆద్యుడైతే, ఆయన్ను మించిపోయాడు. జొన్నపొత్తులోని లేతగింజల వంటి జొన్నవిత్తుల కవితలు. సీ.నారాయణరెడ్డి సాఫీగా సామవేదగానంలా కవిత చెబితే, ఈయన గండుతుమ్మెదలా, ఘనాపాటీలా పేరడీ కవిత్వాలు చెబుతాడు. సొంత గొంతు, సొంతమూ అతని 'కాపీరైటు' యైనది, ఎవరూ అనుకరించ లేనిది, అనుసరించవీలుకానిది.

చందమామలా చల్లగా, సరిలేని కృష్ణవేణీ తరంగంలా, గోదావరీపాయ గౌతమీ తల్లి గొంతెత్తితే ఎలా వుంటుందో. అంతకన్నా గలగలా ఆయన గళం ఉంటుంది. వేలకొలదీ జనులను అలా అలా ఆనంద సాగరంలో ఉవ్వెత్తి ఎగసే అలలలా, తన సన్నిధిలోనే అలరించే అందమైన కోయిల గొంతులా ఆయన. కోయిల, ప్రతిధ్వనించే కొద్దీ కూస్తుంది, ఈయనా అంతే! ఆనందాన్ని విరబూయిస్తూ జనాన్ని మత్తులో ముంచుతారు చూడండీ కవిత!

**అవాకులన్నీ చవాకులన్నీ**
**మహారచనలై మహిలోనిండగ**
**ఎగబడి చదివే పాఠకులుండగ**
**విరామమెరుగక పరిశ్రమిస్తూ**
**అహోరాత్రాలు అవే రచిస్తూ**
**ప్రసిద్ధికెక్కే కవి పుంగవులకు**
**వారికి జరిగే సన్ మానాలకు**
**బిరుదములకు దుశ్శాలువలకు**
**కరతాళాలకు ఖరీదులేదోయ్ –**

అంటూ గుక్కతిప్పుకోకుండా, పుటలకు పుటలుగా వల్లిస్తూ ముక్కుపుట లెగరేయిస్తారు. అలాగే మహాకవి శ్రీశ్రీ కవిత్వమ్మీద పేరడీలా వ్రాసారు!

**నేను సైతం తెల్ల జుట్టుకు**
**నల్లరంగును కొనుక్కొచ్చాను!**
**నేను సైతం నల్లరంగును**
**తెల్లజుట్టుకు రాసి దువ్వాను!**
**ఇంతచేసీ ఇంతక్రితమే**
**తిరుపతయ్యకు జుట్టునిచ్చాను.** అన్నారు.

శ్రీశ్రీ మరో గేయానికి!
**అరే ప్రకాశం ఒరే గణేశం**
**ఆకలిలోకం పిలిచింది!**
**పదండి ముందుకు పదండి తిండికి**
**పోదాం పోదాం హోటల్‌కి –**
అన్నారు.

**అలాగే కృష్ణశాస్త్రి ప్రేమ కవితకు –**
**సౌరభమేల చిమ్ము బుష్పప్రజంబు**
**చంద్రికలేల వెదజల్లు చందమామ**
**ఏల సలిలంబు పారు? గడ్పేల విసురు**
**జఠరరసమేల స్రవియించు జఠర గ్రంథి?**
**అడవియేల నివసించు అడవి పంది?**
**ఏలపిచ్చికుక్క కరుచు? కాకేల యరచు?**
**ఏల తలమీద వెంట్రుకలన్ని మొలచు?**

అన్నారు. ఆయన, ఆరుద్రనీ వదల లేదు. 'నీవు నన్ను ప్రేమిస్తే' అన్న గేయానికి –

**మీరు నాకు ఓటేస్తే మెజారిటీ వీడిదే.**
**మంత్రి పదవి నాకొస్తే మీకు మటుకు బూడిదే!**
**నాకు తెలిసినంతలో దున్నపోతు ఆడదే.**
**ఎవడన్నా కాదంటే, వాడు అడ్డగాడిదే!**
**సభలోపల కూర్చుంటే నాకు గాఢ నిద్రలే**
**సంతకాలు పెట్టమంటే రావు వేలిముద్రలే!**

– అన్నారు. పాడేవాడూ, ఆడేవాడు జొన్నవిత్తుల గేయాలకు పరవశించి పోతారు, పరవళ్లు త్రొక్కుతారు.

కౌలాలంపూర్, దుబాయ్ వంటి చోట్ల అరకొర తెలుగు వచ్చిన వాళ్ళు కూడా తలలు ఆడిస్తూ, 'ఈలలు' వేస్తూ ఆయనకు జోహార్లు చెప్పారు, ఒన్సుమోర్లును మోతగా చెప్పారంటే ఆలోచించండి. నేను కవిత చెప్పి, జనం చేత ఘనంగా ప్రస్తుతింపబడాలన్నప్పుడల్లా – ఆయన కవిత 'టేకేర్' అన్నట్టు, జాగ్రత్తావస్తలో నను పెడ్తూంటుంది.

సాహితీ కళల కాణాచియైన క్షీరపురి (పాలకొల్లు) వాడని ఎంతో ఉప్పొంగి పోయాను. కాదని విన్నా పోలికలు మా యిద్దరిలోనూ కలవని తెలుసుకోగానే కొంత సరిపడ్డాను. ఇరువురమూ కొంచెం రెక్కలు కొచ్చేసరికి – నేను చెన్నయ్, ఆయన హైదరాబాద్! నేనూ కొంత సినిమా రుచి మరిగి, ఏడు సినిమాలు తీసి, రెండు విడుదలగాక చేతులు కాల్చుకున్నాను. ఆయన కూడా అలాగే ఒకటో రెండో తీసి దెబ్బలు తిన్నారని విన్నాను. ఆయన కవితతో సంబంధం పెట్టుకుని దేశాలు తిరుగుతూంటే, నేను 'ప్రముఖాంధ్ర' సంబంధంగా దేశాలు తిరిగాను.●

# ఏడు కొండలవానికి జేజేలు! ఏడేడు లోకాలవానికి జేజేలు!!

## కౌసల్యా సుప్రజా రామా పూర్వా సంధ్యా ప్రవర్తతే ఉత్తిష్ఠ నరశార్దూలా! కర్తవ్యం దైవమాహ్నికమ్



కౌసల్య కుమారుడవైన శ్రీరామచంద్రా! తూరుపున ఉదయ సంజె కాంతులు దూరుకుని దూసుకుని వస్తున్నాయ్! పక్షుల కిలకిలారవాలెప్పుడో ప్రారంభమయ్యాయ్ నరశార్దూలా లెప్పుడో లేచాయ్! మేలుకోవయ్యా! మేలుకుని మేలుకుని మమ్మేలుకో– అంటూ స్తుతిస్తాడు. ప్రతివాది భయంకర అణ్ణన్.

ఆరువందల సంవత్సరాల క్రితం ప్రతివాది భయంకర అణ్ణన్ నోట ఆశువుగా పలికిన పంచదార పలుకులు నానోట తియ్యందనాన్ని సొంపు చేస్తున్నాయ్. ప్రాతః సంజెవేళ కౌసల్యా సుప్రజా రామా!– యని పలుకని నోరు తాటిమట్టనిపిస్తుంది. పలికితే అధరమున మధురతరమైన అమృతం జుర్రుకుంటుంది– అంటాడు ప్రియాతి ప్రియమైన పత్రివాది భయంకర అణ్ణన్! నా దృష్టిలో అభయంకర అణ్ణన్‌వి! నీ కర కమలకళాం విలసితమైన సుప్రభాతం ఎప్పుడాలపించినా, వినినా ఏ దుష్టశక్తులూ నను బాధించవు! యమపాశంతో వచ్చిన యముడు కూడా పాశాన్ని విసిరివైచి తనకు తానుగా నిష్క్రమిస్తాడు.

శ్రీవేంకటేశ్వర సుప్రభాతం ఎరుగని వారెవ్వరు? ప్రతీదినం అందరూ వింటూనే ఉంటారు. కొందరు ప్రతిదినం పఠిస్తూనే ఉంటారు కూడా! అలాంటి విషయాన్ని గూర్చి అందరికి ఇంతగా తెలిసిన విషయాన్ని గూర్చి వ్రాయటం ఎంత సులభమో అంత కష్టం!

స్వామివారి సుప్రభాత ఆవిర్భావమే చిత్రవిచిత్రమైన మేలుకోలు సంఘటన. ఎవరో ఒక రచయిత కాగితం, కలం పట్టుకొనియాలోచించి– పదాలను, పాదాలను ఏర్చి కూర్చి, రూపొందించిన రచన కాదు. ఒక మహాభక్తుని గుండెల్లోతుల్లోంచి ఆశువుగా పొంగిపొరలిన అక్షర ప్రవాహం! అది స్వామివారి సంకల్పానుసారం వెలికి వచ్చిన భక్తి రచనావేశం.

ఆ మహాభక్తుడే శ్రీ అణ్ణన్– ఆయన అసలు పేరు ప్రతివాది భయంకర అణ్ణన్. విశిష్టాద్వైతి. దాదాపు 600 సంవత్సరాల క్రితం ఈ వైష్ణవభక్తుడు తన గురువుగారైన 'మనవాళ మహాముని' వెంట స్వామివారి దర్శనార్థం తిరుమలకు రావడం, ఆలయంలో మూలవిరాట్టు ముందు ముకుళితహస్తుడై – గురువుగారి ప్రక్కన నిలబడటం, ఆ గురువుగారు అపాంగవీక్షణాలతో ఈ శిష్యుడివైపు చూచి, 'స్వామివారిమీద సుప్రభాతం చెప్పరాదా అని అనటం; అన్నదే తడవుగా అణ్ణన్‌గారు నిలువెల్లా పులకించి, భక్తిభావంతో పరవశించి, ఈ సుప్రభాత స్తోత్రాన్ని ప్రపత్తిని, మంగళాశాసనాన్ని ఒక్క ఊపున రసజోజ్జ్వలంగా చెప్పటం జరిగింది. ఈ రచన ఆరువందల సంవత్సరాలుగా– అంతకు ముందున్న 'తొండరప్పొడి యాళ్వార్' (విప్రనారాయణుడు) గారి ప్రోబోధిక స్తుతికి బదులుగా– ఒక ధనుర్మాసంలో తప్ప (ధనుర్మాసంలో తిరుప్పావై) ఆలయంలో ప్రతిదినం ప్రాభాతిక గీతికలా నినదించటం విశేషం. ఆలయంలోనే కాదు– ఏడు కొండల్లోని చెట్టు చెట్టున, గుట్టగుట్టన, పుట్టపుట్టన, బండబండన, కొండకొండన ప్రతిధ్వనించట మేమిటి? ఆ ప్రభాత సమయాన మేతకు వెళ్లే పక్షులు, జంతువులు కూడా ఒకింత ఆగి, చెవులనప్పగించి విని, తలలూపి, తరలివెళ్లట మేమిటి? అశేశభక్తజనం ఈ సుప్రభాతాన్ని విని, పఠించి, భక్తిభావంతో పరవశించటమేమిటి, అన్నీ ఏకకాలంలోనే జరుగుతాయ్.

అంతేనా? ఏ ముహూర్తాన– ఏ రసోజ్జ్వల స్థితిలో అణ్ణన్ గారు ఈ సుప్రభాతాన్ని చెప్పారోగాని– అది దేశమంతటా, ఇంటింటా, గాలిలా వీచింది? పరిమళంలా వ్యాపించింది; నీరులా పారింది. కాంతిలా ప్రసరించింది; మధురాతిమధుర గీతికలా నినదించింది. ఇంతెందుకు? స్వామివారిమీద ఎన్నో రచనలు వచ్చాయి! ప్రజానీకంలో ఇంత ప్రచారం పొందిన రచన ఇంకొకటి ఉందా? ప్రజల హృదయాల్ని ఇంతగా హత్తుకొన్న రచన మరొకటి ఉందా? లేదే!

ఈ భూమిమీద మనిషి ఉన్నంతకాలం అతని జీవితానికి, అతని జీవితపరమార్థానికి మార్గదర్శకాలైన రామాయణ భారత భాగవత భగవద్గీతలు ఉంటాయని చెప్పవచ్చు. వ్యాసవాల్మీకులు ఉంటారని చెప్పవచ్చు. అలాగే శ్రీవైకుంఠ వరక్షుడైన శ్రీవేంకటేశ్వరుడు ఇక్కడ ఎంతకాలం ఉంటాడో– అంతకాలం అణ్ణన్‌గారి సుప్రభాతం ఉంటుంది; అణ్ణన్ ఉంటారు!

ఏమిటి ఈ అణ్ణన్‌గారి సుప్రభాతంలో అంతవిశేషం? అంత వెలుగు? ఇది మహనీయమైన ఒకానొక రసోజ్జ్వస్థితిలో– ఒక మహాభక్తుడు తాను – తానుకాని స్థితిలో– చెప్పిన సుప్రభాతం. మహర్షులు వేదాలు చెప్పినట్లు, శ్రీకృష్ణుడు గీత చెప్పినట్లు, ఈ మహాభక్తుడు స్వామివారిలో సంపూర్ణంగా లీనమై పలికినపలుకులివి. అపౌరుషేయాలు అనిపించాయా పలుకులు! మరోసారి అలా చెప్పండని అడిగితే– ఆనాడు శ్రీకృష్ణుడన్నట్లు అణ్ణన్‌గారే నావల్ల కాదనే పలుకులివి. అందుకే ఈ సుప్రభాతానికి ఇంత వెలుగు! ఇంత ఆకర్షణ! ఇంత వ్యాప్తి!

ఒకింత ఆలోచిస్తే ఈ సందర్భంలో ఆశ్చర్యాన్ని కలిగించే అంశం ఇంకొకటి ఉంది. విశ్వవ్యాప్త విశుద్ధచైతన్యశక్తిని, నిరాకారనిర్గుణపరబ్రహ్మాన్ని మనం నిద్రలేపట మేమిటి? ఆ పరమాత్మకు మనం రకరకాల అలంకారాలు చేయటమేమిటి? అనేక ప్రసాదాలు అర్పించటమేమిటి? నిజంగా ఆయన నిద్రపోతే ఈ జీవుడు ఉంటాడా? ఈ జగత్తు ఉంటుందా? జీవరాశే ఉండదు.

ఆనాడు మూలవిరాట్టు ముందు నిలబడి, ముకుళిత హస్తుడై అణ్ణన్‌గారు సమాధిస్థితుడయ్యాడు. అంతరంగంగా ఈ కలియుగ వైకుంఠం నుండి ఒక్కసారిగా ఈ దివ్యలోక వైకుంఠానికి వెళ్ళాడు. నిద్రాముద్రితుడై పవ్వళించి ఉన్న శ్రీమహా విష్ణువును దర్శించాడు. ఆయనలో త్రేతాయుగ శ్రీరాముణ్ణి చూచారు. ద్వాపరయుగ శ్రీకృష్ణుణ్ణి తిలకించారు. కలియుగ ప్రత్యక్షదైవం శ్రీనివాసమహా ప్రభువును కళ్ళారా కాంచాడు. ఆ స్వామితో ఏమి చెప్పుకోవాలనుకున్నాడో! కాని ఆయన నిద్రలేస్తేనే కదా తాను చెప్పుకొనేది. అందుకే ఈ సుప్రభాతం!

అయితే సుప్రభాతాన్ని ఎలా మొదలుపెట్టాలి? స్వామివారిని ఎలా మేల్కొల పాలి?– ఆనాడు సరయూతీరంలో శ్రీరామ చంద్రుణ్ణి మేల్కొల్పటానికి విశ్వామిత్ర మహర్షి చెప్పిన–

**కౌసల్యా సుప్రజా! రామ! పూర్వా సంధ్యా ప్రవర్తతే**
**ఉత్తిష్ఠ నరశార్దూలా కర్తవ్యం దైవ మాహ్నికమ్**

–అన్న శ్లోకం మెరుపుతీవలా ఆయన స్ఫురణకు వచ్చింది. వెంటనే ఒక దివ్యస్ఫూర్తితో, రసావేశంతో...

**ఉత్తిష్ఠోత్తిష్ఠ గోవింద! ఉత్తిష్ఠ గరుడధ్వజ!**
**ఉత్తిష్ఠ కమలాకాన్త! త్రైలోక్యం మంగళం కురు॥**

స్వామివార వక్షఃస్థలం మీద శిరస్సు ఉంచి, అమ్మవారు నిద్రిస్తూ ఉంది. ఆమె లేవకుండా స్వామివారు ఎలా లేస్తారు? అందుకే వెంటనే–

**మాతః సమస్త జగతాం మధుకైటభారేః–**
**వక్షోవిహారిణి! మనోహరదివ్యమూర్తే**
**శ్రీస్వామిని! శ్రితజనప్రియదానశీలే!**
**శ్రీవేంకటేశదయితే! తవ సుప్రభాతమ్––**

–అని ఆ మహాలక్ష్మిని మేల్కొలిపాడు.

అలా చూచాడు. అత్ర్యాదిసప్తరుషులు దోసిళ్ళనిండా పూలు నింపుకొని నిలబడి ఉన్నారు. అవి సామాన్యమైన పూలుకాదు. ఆకాశగంగలో విరబూసిన కమలాలు; సుగంధమనోహరాలు. స్వామీ! నీ పాదయుగళ పూజకు అత్ర్యాదిమహర్షులు వచ్చి, వేచి ఉన్నారని స్వామికి విన్నవించాడు.

స్వామీ! సప్తర్షులప్రక్కనే 'పంచాననాబ్జభవషణ్ముఖవాసవాది' దేవతా ప్రముఖులంతా నీ త్రివిక్రమచరితాన్ని స్తుతిస్తూ వేచిఉన్నారని తెలియజేశాడు. నీదాసానుదాసులుగా నమస్కరిస్తూ దిక్పాలకులు, నవగ్రహాలు నిలిచి ఉన్నారన్నాడు. అబ్బో! అటువైపు మధురాతిమధురంగా నీచరితను గానం చేస్తూ విపంచిని మీటుకొంటూ, చేతులాడించుకొంటూ నారద మహర్షి నిలబడి ఉన్నాడన్నాడు.

స్వామీ! ఇటు చూడు. ఏలా లవంగఘనసార సుగంధితాలైన ఆకాశగంగా జలాలను సువర్ణఘటాలలో నింపి, బరువైన ఆ ఘటాలను శిరస్సున మోస్తూ, వైదిక శిఖామణులు నీ సేవ కొరకు వరుసగా నిలబడి ఉన్నారు. మేలుకో స్వామీ! మేలుకో! అన్నాడు. బ్రాహ్మణోత్తములు అలా బరువుమోస్తూ నిలబడి ఉండటం స్వామి సహించలేడు కనుక, ఆయన త్వరగా లేస్తాడని అణ్ణన్‌గారి ఆశ ఏమో! స్వామి బ్రాహ్మణ ప్రియుడు కూడ కదా!

స్వామీ! అటుచూడు, తమకు వాహన సేవాభ్యామిమ్మని 'విహగరాజ మృగాధి రాజ నాగాది రాజ గజరాజ హయాధి రాజులు' నిలిచి ఉన్నారు. 'సేవాభాగ్యమిచ్చి అనుగ్రహించు అన్నాడు.

ప్రభూ! నీవు పరమపురుషుడివి. ప్రకృతి సర్వం నీ సేవకు ఎదురు చూస్తున్నది. దివ్యపరిమణంలో అల్లన చల్లనిగాలి వీస్తున్నది. ఝుంకారనినాదాలతో తేనె త్రావిన తుమ్మెదలు వస్తున్నాయి. చిలుకలు ముందు రోజు తినగా మిగిలిన కదళీ ఫలపాయసాలను తిని, బంగారు పంజరాల్లో నీనామాలు పఠిస్తున్నాయి. స్వామీ! అన్నింటిని మించి, ఉదయాన్నే గొల్లభామలు కవ్వాలతో పెరుగుచిలికే శబ్దాలు నీకు చాలా ఇష్టం కదా! ఈ శబ్దాలు వినసొంపుగా ఎలా వినిపిస్తున్నాయో విను! మేలుకో స్వామీ! మేలుకో! అన్నాడు.

**శ్రీపద్మనాభ! పురుషోత్తమ! వాసుదేవ!**
**వైకుంఠ! మాధవ! జనార్దన! చక్రపాణే!**



**శ్రీవత్సచిహ్న! శరణాగతపారిజాత!**
**శ్రీవేంకటాచలపతే! తవ సుప్రభాతమ్॥**

అని గొంతెత్తి గట్టిగా పిలిచి, స్వామీ మేలుకో! అన్నాడు. ఆ భక్తుని పిలుపు స్వామివారి హృదయాన్ని తాకినట్లుంది. ఆయన సుప్రభాతవచనాలు స్వామివారి చెవులను సోకినట్లున్నాయి. స్వామి లేచాడు. భక్తుల విన్నపాన్ని స్వామి అంగీకరించాడు. భక్తుల హృదయాల్లో కృతజ్ఞతా స్పందన వెల్లువలా ఎగసింది.

**(అప్పాజోదు వేంకటసుబ్బయ్య వ్యాసానికి సంగ్రహరూపం, సప్తగిరికి కృతజ్ఞతలు)**

రుచికి, సువాసనకి, ఆరోగ్యానికి నాణ్యమైన
"అజంతా"
వక్కపొడి
రవికుమార్ అండ్ కంపెని - చెన్నై
044 25204046, 26171341

జి.వి. రావ్ పేజీ

# క్షమాగుణం


మన మనసులో రెండు వైరుధ్య భావాలుంటాయి. ఒకటి క్షమించడం. రెండోది పగతీర్చుకోవడం. ఈ రెంటికీ సదా సమరం జరుగుతూ ఉంటుంది. అదే 'కురుక్షేత్రం'. క్షమ గెలిస్తే హృదయం ఆనందమయం. మనసులో అంతులేని సంతోషం. మనిషికి తృప్తి. మనలో ఉండే ప్రేమ ఎప్పుడూ 'క్షమించు క్షమించు' అని చెబుతూనే ఉంటుంది. ప్రేమిస్తే ప్రేమను పొందుతాం. ద్వేషిస్తే ద్వేషాన్నే తిరిగి పొందుతాం. 'గుండెలో పగ దాచుకోవడం అంటే పామున్న ఇంటిలో ఉండటమే' అంటుంది భారతం. పగవల్ల పగపోదనీ, ఏ విధంగా చూసినా పగని అణచడం లెస్స అనీ భారత మహేతిహాస ఉద్బోధ!

'నా కన్ను నువ్వు పొడిస్తే నీ కన్ను నేను పొడుస్తా' అని 'కన్నుకు కన్ను పన్నుకు పన్ను' సిద్ధాంతంతో అందరూ ముందుకు దూకితే– లోకం అంతా గుడ్డివాళ్లతో, బోసినోటివాళ్లతో నిండిపోతుంది. ఈ పగ, ప్రతీకారం అనే విషచక్రం నుంచి బయటపడాలంటే క్షమించడం ఒక్కటే ఉపాయం. ఇందువల్ల రెండు లాభాలు. ఒకటి– క్షమించేవారు ఆదర్శ వ్యక్తులుగా గౌరవం పొందుతారు. రెండోది– క్షమ పొందేవారు తమ జీవితాలను సరిదిద్దుకుంటారు. క్షమాగుణం శత్రువును సైతం మిత్రుడిగా మార్చేస్తుంది. 'పొరపాటు మానవ సహజగుణం, క్షమ దైవ విశిష్టగుణం' అని ఆంగ్ల సామెత. మహాభక్తుల జీవితాలన్నీ ప్రేమమయాలు.

ఏకనాథుడు పాండురంగడి భక్తుడు. ప్రశాంతచిత్తుడు. సదా స్వామి సేవలో, భజనలో కాలం గడిపేవాడు. ప్రజలందరూ ఆయన్ని ప్రశంసించడం చూసి కొందరు ఈర్ష్యపడ్డారు. ఎలాగైనా ఏకనాథుడికి కోపం తెప్పించాలని ప్రయత్నించసాగారు. ఒక దుష్టుడికి డబ్బు ఆశచూపి, ఆ పనికి నియోగించారు. ఏకనాథుడు రోజూ తెల్లవారుజామునే నదిలో స్నానం చేసి వచ్చేవాడు. ఆ సమయంలో ఆ దుష్టుడు ఏకనాథుడిపై ఉమ్మి వేశాడు. ఏకనాథుడు ప్రశాంత చిత్తంతో, చిరునవ్వు చెరగనీయకుండా వెనక్కి వెళ్లి నదీస్నానం ఆచరించాడు.. ఇలా మొత్తం నూట ఏడుసార్లు జరిగింది. ఏకనాథుడు ఏమాత్రం నిగ్రహం వీడకుండా, మందస్మిత వదనంతో అన్నిసార్లూ మరల మరల స్నానం చేసి వస్తున్నాడు. దీంతో ఆ కుటిలుడి హృదయం చలించిపోయింది! ఆయన ఏకనాథుడి కాళ్లపై పడ్డాడు. 'స్వామీ, మీరు నిజంగా దైవస్వరూపులు. మీ నిగ్రహం చెడగొట్టి, ఎలాగైనా మీకు కోపం తెప్పించాలని కొందరు నన్ను పురమాయించారు. మీకు ఆగ్రహం తెప్పించగలిగితే నాకు ధనం ఇస్తామని ఆశచూపారు. మీ క్షమాగుణం తెలియక నేనీ నీచకృత్యానికి అంగీకరించాను!' అన్నాడు ఆ వ్యక్తి పశ్చాత్తాపంతో. ఏకనాథుడు అతడికి నమస్కరిస్తూ ఇలా అన్నాడు.

'నాయనా, నీవు నాకెంతో మేలుచేశావు. నాచేత నూట ఎనిమిదిసార్లు పవిత్ర నదీస్నానం చేయించిన మహానుభావుడివి నువ్వు! నేను నీ మేలు ఎన్నటికీ మరచిపోను!' ఏకనాథుడి పలుకులు విని అవతలి వ్యక్తి నిర్విణ్ణుడయ్యాడు. ఆ భక్తాగ్రేసరుడి క్షమాగుణం ఆ ఉమ్ము వేసిన వ్యక్తి హృదయాన్ని ప్రక్షాళనం గావించింది. పశ్చాత్తాపంతో అతడు కన్నీరు కార్చాడు.

క్షమ అంటే భూమి. భూమి ఓర్పుగల తల్లి కనుకనే మనం ఎంత బాధపెట్టినా భూమాత మనపై పగ తీర్చుకోవాలనుకోదు. క్షమించే గుణం ఉన్నది కదా అని మనం భూమాతను అదేపనిగా హింసించకూడదు. క్షమాగుణానికీ హద్దులుంటాయని గుర్తుంచుకోవాలి! క్షమాగుణం పురాణాలకు, ప్రాచీన ఇతిహాసాలకే పరిమితం కాదు. ఇటీవలి చరిత్రలో క్షమాగుణంతో చరితార్థులైన మహాపురుషులెందరో ఉన్నారు. ఆర్యసమాజ స్థాపకులైన మహర్షి దయానంద నిష్కాపట్యం, నిర్భయత్వం సమాజంలో అనేకులకు కంటగింపైంది. ఆయన వద్ద వంటవాడికి లంచం ఇచ్చి, ఆహారంలో విషం పెట్టించారు. దయానందులు మృత్యుశయ్యపై ఉన్నారు. తన వంటవాడిని దగ్గరకు పిలిచారు. కొంత డబ్బు అతడి చేతిలో పెట్టి ఇలా అన్నారు. 'వెంటనే నువ్వు నేపాల్‌కి వెళ్లిపో! నా శిష్యులకు నువ్వు చేసిన పని తెలిస్తే నిన్ను బతకనీయరు!'




భాగవతమేళా నాటకానికి సిద్ధమవుతున్న యువకులు

## రామాయణ శ్రవణంతో నా మానసం పండింది.

– "గాంధీజీ"

ఇది గాంధీ పుట్టిన దేశం–గాంధీని జాతిపితగా తలచిన దేశం. గాంధీగారి పేరు చెప్పుకొనే కాంగ్రెస్‌వారికి రాముడంటే కిట్టదు, సనాతన ధర్మమంటే కిట్టదు. ఆ విషయం అలా ఉంచండి. గాంధీ గారు 'రామాయణ ప్రభావం' గురించి చెప్పిన విషయాన్ని మరల చెప్పుకుందాం.

**నేను చిన్నతనంలో పోరుబందరులో ఉంటూన్నప్పుడు మా తండ్రిగారికి అనారోగ్యం కల్గింది. నా వయసు 13 సంవత్సరాలుంటుంది. శ్రీరామచంద్రుని భక్తుడు భీలేశ్వర్‌కు చెందిన లాఘా మహారాజ్ రామాయణ ప్రవచనం చేస్తూండేవారు. ఆయనకు కుష్టురోగం వచ్చింది. కానీ ఆయన ఏ మందునూ తీసుకోలేదు, ఏ వైద్యుణ్ణీ చూడలేదు. పరమశివునికి నిత్యమూ బిల్వపత్రములతో అర్చనలు చేస్తూండేవారు. శివలింగానికి అర్పించబడిన ఆ పత్రాలను తన కుష్టుపుండ్లపై కట్టుకునేవారు, రామనామ జపాన్ని చేసేవారు. దానితో ఆయన కుష్టురోగం పూర్తిగా నయమైందని ఆ వూరి జనులు చెప్పుకొనేవారు. మహాత్మ్యమేమో గాని, ఆయననోట శ్రావ్యంగా, మనోహరంగా, మనోజ్ఞంగా, మధురంగా వచ్చే రామాయణ పలుకులను వింటూ, 'సత్యమని విశ్వసించేవాణ్ణి. ఆయన ఎంతో ఆరోగ్యంగా ఉన్నట్టు శ్రీరామాయణ ప్రవచనంలోని మాధుర్యం చెప్పకనే చెప్పేది. శ్రోతలతోబాటు నేనూ లీనమైపోయేవాణ్ణి. నా జీవితంలో రామాయణం ఎంతో ప్రభావం చూపింది అన్నారు గాంధీ మహాత్ముడు. రాగప్రభావం తన రోగం మాపుతుందనే సద్గురు గణపతి సచ్చిదానంద స్వామి సంకీర్తనారాధన విశ్వసనీయమైనది. ●**

తనకు ప్రాణహాని కలిగించిన వ్యక్తిని సైతం క్షమించి, అతడికి ప్రాణదానం చేసిన మహర్షి దయానంద చరితార్థులయ్యారు. క్షమాగుణం మానసిక రుగ్మతలకు మంచి మందు. పగతీర్చుకుంటే ప్రశాంతత చిక్కుతుందనుకోవడం కేవలం భ్రాంతి మాత్రమే! నిజానికి అభద్రత మిగులుతుంది. చిత్తవికారం ఏర్పడుతుంది. చివరకు జీవితం విషాదాంతం అవుతుంది.

ఒక అరబ్బీ సామెత ఇలా చెబుతుంది– 'ఇతరులు మనకు చేసిన అపకారాలను ఇసుకపై రాయాలి. ఇతరులు మనకు చేసిన ఉపకారాలను చలువరాయిపై చెక్కుకోవాలి! ●